రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 73 | శుక్రవారం 11 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 73 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 FRIDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి

### ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్

### 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం: మంగళగిరి ప్రజల దశాబ్దాల కల ఆసుపత్రి నిర్మాణం

అమరావతి: మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకా కాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు.




**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం**ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్తులో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్**

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేశ్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

## నితీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నాను: కేంద్ర మాజీ మంత్రి



న్యూఢిల్లీ : కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత అశ్విని కుమార్ చౌబే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉప ప్రధానిగా చూడాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్డీయేకు నితీశ్ కుమార్ చేసిన సేవలు వెలకట్టలేనివని, సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఉప ప్రధాని పదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయ పడ్డారు.అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, ఒకవేళ అదే జరిగితే బీహార్ రాష్ట్రం నుంచి ఆ పదవికి వెళ్లిన రెండో వ్యక్తి నితీశ్ అవుతారని తెలిపారు.ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నితీశ్ కుమార్ మరోసారి పోటీ చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం అవసరమైతే మరోసారి కూటమి మారేందుకు ప్రయత్నాలు చేయవచ్చునని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ కూడా ఆయనను గౌరవంగా పక్కకు పెట్టాలని భావిస్తోందని సమాచారం. నితీశ్ కుమార్‌ను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ సిద్ధంగా లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో బీజేపీ నేత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## టీడీపీలోకి కేశినేని నాని రీఎంట్రీ ?



అమరావతి: ఏపీలో గతంలో రెండుసార్లు విజయవాడ లోక్ సభ స్థానం నుంచి టీడీపీ ఎంపీగా గెలిచిన కేశినేని నాని పార్టీలో ఆధిపత్య పోరు నేపథ్యంలో రూటు మార్చారు. గత ఎన్నికలకు ముందు టీడీపీని వీడి వైసీపీలో చేరి విజయవాడ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఏకంగా రాజకీయాలకే గుడ్ బై చెప్పేసి ఇతర వ్యాపకాల్లో ఉంటున్నారు. అయితే కొన్ని రోజులుగా కేశినేని నాని రీఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి.గతంలో టీడీపీలో రెండుసార్లు ఎంపీగా పనిచేసిన కేశినేని నాని పార్టీని వీడి వైసీపీలోకి వెళ్లాక పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు లోకేష్ పైనా తీవ్ర విమర్శలు చేశారు. అయితే గత ఎన్నికల్లో ఓడిపోయాక మాత్రం పూర్తిగా సైలెంట్ అయిపోయారు. మధ్యలో తిరిగి రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం జరిగినా ఆయన మాత్రం దాన్ని ఖండించారు. అయినా ప్రచారం మాత్రం ఆగలేదు. కేశినేని తిరిగి టీడీపీలోకే రాబోతున్నట్లు తాజా ప్రచారం సారాంశం. దీనిపై ఆయన సోదరుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని స్పందించారు.ఇవాళ తిరుపతిలో మీడియాతో మాట్లాడిన టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని.. తన సోదరుడు కేశినేని నాని తిరిగి పార్టీలోకి వస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. కూటమి నాయకులంతా ఒకే తాటిపై ఉన్నామని ఆయన తెలిపారు. కూటమిలో ఇతర పార్టీల నేతల చేరికల నేపథ్యంలో ఓ కమిటీ వేసుకున్నామని, పవన్, చంద్రబాబు, మోడీని గతంలో తీవ్రంగా విమర్శించిన నాయకుల్ని తిరిగి ఎట్టి పరిస్థితుల్లో తిరిగి తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నట్లు చిన్ని తెలిపారు. కాబట్టి ఆ కోవలోకి రాకపోతే కేశినేని నానిని తీసుకుంటారని, వస్తే మాత్రం తీసుకోరని తేల్చిచెప్పేశారు. ఏదైనా కమిటీ నిర్ణయాన్ని బట్టి ఉంటుందన్నారు.

## ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి: కొల్లు రవీంద్ర



అమరావతి: వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ లో ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ. లక్ష కోట్ల లావాదేవీలు జరిగాయని చెప్పారు. దీనిపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు. మద్యం నాణ్యతపై 13 రకాల పరీక్షలను 5 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయని, దీనివల్ల రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తోందని తెలిపారు. బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని... తాను కూడా 44 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉన్నానని కొల్లు రవీంద్ర తెలిపారు. టీడీపీని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే కూటమి నేతల తలలు తీస్తామని ఒక మాజీ మంత్రి అన్నారని... అలాంటి వాళ్లపై కచ్చితంగా క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు.

## జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారు: పురందేశ్వరి



అమరావతి: రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి పర్యటనలో పోలీసులపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులను గుడ్డలు ఊడదీయిస్తానని జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యలను ఏపీ పోలీసుల అధికారుల సంఘం కూడా తప్పుబట్టింది. జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. మరోవైపు జగన్ వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. నాలుగో సింహంగా పరిగణించే పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు. పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆమె అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థలో దాదాపు 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని చెప్పారు. పోలీసులందరినీ కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పోలీసు వ్యవస్థకి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## జగన్ భార్య వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అరెస్ట్



అమరావతి: వైసీపీ అధినేత జగన్ భార్య వైఎస్ భారతిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ ఇబ్రహీంపట్నం వద్ద కిరణ్ ను అదుపులోకి తీసుకున్నారు. భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్ పై టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించింది. దీంతో, కిరణ్ పై టీడీపీ నేతలే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కిరణ్ ను పోలీ సులు అరెస్ట్ చేశారు.పోలీసుల గుడ్డలు ఊడదీ స్తానంటూ రామగిరి పర్యటన సందర్భంగా జగన్ హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, భారతి గురించి చేబ్రోలు కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే, ఆ తర్వాత క్షమాపణ చెప్పారు. తన మాటలు ఎవరినైనా బాధించి ఉంటే క్షమించమని కోరుతున్నానని అన్నారు. ఎలాంటి దురుద్దేశంతో ఈ వ్యాఖ్యలు చే య లేదని... క్షణికావేశంలో మాత్రమే చేశానని చెప్పారు.

## పోలీసులపై జగన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..!



అమరావతి: ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత ఇటీవల పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వచ్చేసారి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసుల బట్టలూడదీస్తామని అన్నారు. ఇప్పుడు మరోసారి జగన్ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులను కూటమి ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందని ఆరోపించారు. ఇవాళ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జగన్ వైసీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి అన్నీ వర్గాల వారిని మోసం చేశారని దుయ్యబట్టారు. హామీల అమలు, పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా హామీల అమలు జరగలేదని మండిపడ్డారు. టీడీపీ నేతలు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన కొనసాగుతోందని జగన్ ఫైర్ అయ్యారు.

# ఎడిటోరియల్

## క్యాన్సర్‌కు టీకా

క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా వ్యాపిస్తూనే ఉన్నది. జీవన విధాన సమస్యలు, కాలుష్యం వంటివి క్యాన్సర్లు పెరగడానికి కారణమనేది తెలిసిందే. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల విడుదల చేసిన గణాంకాలు సమస్య తీవ్రతను తెలియజేస్తున్నాయి. 2022 నాటికి క్యాన్సర్ కేసులు 2 కోట్లకు చేరుకున్నాయి. క్యాన్సర్ మరణాలు కోటికి కొద్ది దిగువన 97 లక్షలుగా నమోదయ్యాయి. కొత్తకొత్త చికిత్సలు వచ్చి క్యాన్సర్ బారి నుంచి బయటపడి సుదీర్ఘకాలం మనుగడ సాగించేవారి సంఖ్య పెరుగుతున్న మాట నిజమే. అయినప్పటికీ ఈ అసాంక్రమిక మహమ్మారి వల్ల తలెత్తే ఆర్థిక, సామాజిక, కుటుంబ సమస్యలు తక్కువేం కాదు. క్యాన్సర్ చికిత్స సంక్లిష్టమైనదే కాకుండా ఖరీదుతో కూడుకుని ఉంటుంది. ఒక్కో పేషంటుపై సాధారణ వ్యాధుల చికిత్సకు అయ్యే ఖర్చు కన్నా క్యాన్సర్ చికిత్స ఖర్చు నాలుగు రెట్లు ఎక్కువ. ఇవన్నీ పరిగణిస్తే చికిత్స కన్నా నివారణే మేలని అనిపించక మానదు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ టీకాను రష్యా కనిపెట్టిందనే వార్త సహజంగానే అందరిలో ఆసక్తిని కలిగిస్తున్నది.రష్యాలో క్లినికల్ పరీక్షలు తుదిదశకు చేరుకున్న వ్యాక్సిన్ ఎంఆర్ఎన్ఏ రకానికి చెందినది. సంప్రదాయ వ్యాక్సిన్ విధానంలో రోగకారక క్రిమిని నిర్వీర్యం చేసి శరీరంలోకి ఎక్కిస్తారు. దానివల్ల శరీరంలో యాంటీబాడీలు తయారై సదరు రోగం నుంచి రక్షణ కలుగుతుంది. కానీ కరోనా కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చిన ఎంఆర్ఎన్ఏ విధానం ఇందుకు భిన్నమైంది. ఇక్కడ ఆర్ఎన్ఏ ద్వారా శరీరానికి రోగనిరోధకత సమకూరుస్తారు. ఇప్పుడు రష్యా రూపొందించిన టీకా కూడా ఈ కోవలోదే కావడం విశేషం. అయితే నివారణ కోసం ముందస్తుగా ఇచ్చే టీకా కాదిది. క్యాన్సర్ వచ్చిన వారికి కణుతులను వెదికి, ధ్వంసం చేసేలా రోగనిరోధక వ్యవస్థను ఇది సమాయత్తం చేస్తుంది. రోగి ప్రత్యేక శారీరక స్థితిగతులను బట్టి దీనిలో మార్పుచేర్పులు చేసి ఇవ్వడం వల్ల ఇది అత్యంత సమర్థతతో పనిచేస్తుంది. నిజానికి టీకా అనే మాట సరైనది కాదు. ఎందుకంటే ఇది నివారణ కోసం ఇచ్చేది కాదు. రోగి శరీరంలో క్యాన్సర్‌ను గుర్తించిన తర్వాతే దీనిని ఇవ్వాల్సి ఉంటుంది.ఈ తరహా టీకా లేదా టీకా చికిత్సను రష్యా మాత్రమే రూపొందించడం లేదు.ప్రపంచంలో ఈ దిశగా పరిశోధనలు జోరుగానే సాగుతున్నాయి. బ్రిటన్, అమెరికాలో ట్రయల్స్ జరుగుతున్నాయి. అయితే అవి ఇంకా కీలక దశకు చేరుకోలేదు. పైగా అవన్నీ వాణిజ్యపరమైన లాభార్జన దృష్టితో జరుగుతున్నవే. ఈ ఏడాదే కొత్త క్యాన్సర్ టీకాను అందుబాటులోకి తెస్తామని రష్యా అంటున్నది. ఆ టీకాను వాణిజ్యపరంగా సొమ్ము చేసుకోవడానికి ఉపయోగించబోమని, ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందుబాటులోకి తెస్తామని రష్యా ప్రకటించడం ప్రశంసనీయం. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా దీనివల్ల ఏకకాలంలో క్యాన్సర్ మహమ్మారి నుంచి విముక్తి, ఆర్థిక భారం తొలగిపోవడం అనే జంట ప్రయోజనాలు సమకూరుతాయని చెప్పవచ్చు. అయితే క్యాన్సర్‌కు టీకా వచ్చిందని జీవన విధాన సమస్యల పట్ల నిర్లక్ష్యం ఏమాత్రం తగదని చెప్పక తప్పదు.

# రుణగ్రహీతలను వేదింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 10 : ఫైనాన్స్ వసూళ్ల పేరుతో రుణగ్రహీతలను వేదింపులకు గురి చేస్తే చెర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పట్టణ పరిసర ప్రాంతాలలోని మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ వ్యాపారాల నిర్వాహకులు, ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ లతో బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సిఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణలు గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయం0 ఆవరణలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి నట్లుగా బాపట్ల పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫైనాన్స్ వసూళ్ల పేరుతో లోన్స్ తీసుకున్న వాళ్లను వేదింపులకు గురి చేకూడదని తెలిపారు. రుణగ్రహీతలు తీసుకున్న లోన్స్ సకాలంలో చెల్లించక పోతే నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పలు ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు పై పలు ఆరోపణలు వస్తున్నందున, ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులు తప్పకుండా చట్ట బద్దముగా కంపెనీ నిబంధనలను పాటించాలన్నారు. రుణగ్రహీతలను ఎలాంటి వేదింపులకు గురి చేయరాదన్నారు. కంపెనీ ద్వారా లీగల్ గా నోటీసుల అందజేసి కోర్టు జారీచేసే ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్దముగా ప్రవర్తించి రుణగ్రహీతలను ఇబ్బందులకు గురిచేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలి: తెన్నేటి కృష్ణ ప్రసాద్

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 10 : కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగాపూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం పార్లమెంటు సభ్యులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటుసభ్యులు మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుండాపూర్తి చేయాలని ఆయన అన్నారు. జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో కేంద్ర



ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాల న్నిటిని ప్రజలకు చేరువు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 10 రకాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడానికి జీరో పావర్టీని తీసుకు రావడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తం తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మండలాలను గుర్తించి ఆ మండలాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకో బోతున్నట్లు ఆయన చెప్పారు . జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మండల కేంద్రాల్లో లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో హౌస్ హోల్డ్ సర్వే చేపట్టి శిక్షణ ఇవ్వడానికి గుర్తించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే సంవత్సరంలో 76 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడాని కి చర్యలు తీసుకోవాల ని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో నెలవారీగా లక్ష్యాలను పెట్టుకొని కూలీలకు పని దినాలు కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు, బీ.టీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, గోకులాలు పాఠశాల ప్రహరీ గోడలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో రహదారుల మరమ్మత్తులను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ దృష్ట్యా ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మే నెలలో మరొకసారి త్రాగునీటి పథకాలను నింపుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో అమృత ధరా మెగా ప్రాజెక్ట్ 3500 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన చెప్పారు. అమృతధార మెగా ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయిని ప్రభుత్వ మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో గ్రామీణ 2.0 పథకం క్రింద పేదలకు గృహాలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన గృహనిర్మాణశాఖ అధికారులకు సూచించారు. గృహ నిర్మాణశాఖ మంజూరు చేసిన లేఅవుట్లలో త్రాగునీరు, విద్యుత్ సౌకర్యము, రోడ్లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. గతంలో గృహ



నిర్మాణ శాఖ పాత స్కీములో గృహాలు మంజూరైన వారు ఇప్పుడు కొత్త స్కీం లోకి తీసుకొచ్చే విధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా రక్షిత మంచినీటి పథకాలను కృష్ణా జలాలు, సాగర కాలువల ద్వారా నింపడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి




ఇచ్చిన హామీ మేరకు 1.48 కోట్ల రూపాయల తో మూడు అంతస్తుల పాఠశాల భవనము మంజూరు చేశారని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కరించ డానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం నిర్వహిస్తు న్నామని ఆయన చెప్పారు. వికలాంగులుమరియు గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు 149 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపా మని ఆయన తెలియ జేశారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి అవసరాల కోసం 455 గ్రామపంచాయతీలో 1091 త్రాగునీటి పథకాలను సాగర్ నీటితో నింపామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో గ్రామీణ్ 2.0 పథకం క్రింద గృహాలను నిర్మించ డానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి, గుంటూరు జిల్లా పరిషత్ సీఇఓ బోసు, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.సి అనంత రాజు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు అవసరమైన సమాచారం శక్తి యాప్‌లో ఉంది....




రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 10 : స్థానిక పట్టణంలోని డాక్టర్.ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్ %డ% టెక్నాలజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శక్తి యాప్ గురించి విద్యార్థినీలకు అవగాహన కల్పించిన మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని డాక్టర్. ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్ %డ% టెక్నాలజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలలోని విద్యార్థినిలకు “శక్తి యాప్” గురించి మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తీ యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ “శక్తి యాప్” మహిళల భద్రత కొరకు రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైన ప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో చిక్కుకున్న విద్యార్థినిలు యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు నిమిషాల వ్యవధిలో ఆ ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకుంటే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంలో సహాయపడు తుందన్నారు. యాప్ లో మహిళలకు అవసరమైన సమాచారం పొందు పరచబడి ఉందన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్, అత్యవసర ఫోన్ నెంబర్లు, దగ్గరలోని పోలీస్ స్టేషన్, కార్యాలయాల వివరాలు వారి ఫోన్ నెంబర్ ఉన్నాయన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్ అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల పిర్యాదులు స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి మహిళా శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శక్తీ బృందం ఎస్ఐ పి.జనార్ధన్ రావు, ఉమెన్ ఏ.ఎస్.ఐ ఎల్.లక్ష్మీరాజ్యం, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉద్యాన శాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడించిన కోకో రైతులు..

**ఏలూరు** (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 10
కోకో రైతులకు నష్టం కలిగించే విధంగా కంపెనీలు చెప్పిన కోకో గింజల ధరలను ఉద్యాన శాఖ అధికారులు ప్రచారం చేయడం, కంపెనీలకు అనుకూలంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ ఏలూరు జిల్లా ఉద్యాన శాఖ అధికారి కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతులు ముట్టడించారు.కంపెనీలకు అనుకూలంగా ఉద్యాన శాఖ అధికారులు కోకో గింజలకు తక్కువ ధరలు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అధికారుల ప్రచారంతో తమ నష్టపోతున్నామంటూ కోకో రైతులు ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. న్యాయం కోసం పోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు హెచ్చరించారు. మోండలీజ్ కంపెనీ రేట్లు ప్రచారం నిలుపుదల చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సమక్షంలో జరిగిన సమావేశం అనంతరం ఈనెల 7వ తేదీ లోపు కోకో గింజల ధర ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇంతవరకు ధర ప్రకటించకుండా కంపెనీలు చెప్పిన తక్కువ రేట్లు ఉద్యాన శాఖ అధికారులు ప్రచారం చేయడం దుర్మార్గమని విమర్శించారు. కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తప్పుడు ప్రచారం మాని రైతులకు న్యాయం చేయాలని కోరారు. పాత గింజలు రూ.300/-లకు, కొత్త గింజలు రూ. 550/-లకు మోండలీజ్ కంపెనీ చెప్పిన ధరలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆదేశాల మేరకు రైతులకు తెలియజేస్తున్నామని మండల, గ్రామ ఉద్యాన శాఖ అధికారులు చెబుతుంటే ఆ విధంగా ఆదేశాలు ఇవ్వలేదని జిల్లా అధికారి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కిలో కోకో గింజలకు రూ. 750/-లకు పైగా ధర కల్పించాలన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధరల ఒప్పంద ప్రకటన చేయాలని కోరారు. కోకో రైతుల నష్టపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధరల స్థిరీకరణ పథకం వర్తింపజేసి కోకో రైతులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో కోకో రైతుల




పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా కోకో రైతుల రాస్తారోకోలు, 15న కోకో రైతుల చలో గుంటూరు ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కోకో రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర నాయకులు గుడిబండి వీరారెడ్డి, కోనేరు సతీష్ బాబు, పానుగంటి అచ్చుతరామయ్య, కె.రామిరెడ్డి,కొసరాజు రాధాకృష్ణ, వివిధ మండలాలకు చెందిన కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తేలప్రోలు లో 7వ పౌష్టికాహార పక్షోత్సవములు

గన్నవరం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 10 : ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 8 వ తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా తేలప్రోలు గ్రామ సచివాలయంలో, గర్భిణీలకు బాలింతలకు తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మొదటి 1000 రోజుల గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాకర్లలో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం




ద్వారా పిల్లలతో పోషకాహార లోపం నివారించటం, పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకునేలా చేయడం గురించి ఐసీడీఎస్ పెద్ద అవుటపల్లి సెక్టర్ సూపర్వైజర్ బి పద్మాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాం దిబోరా, మాట్లాడుతూ పోషక ఆహారం గురించి గర్భిణులకు బాలింతలకు ,తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వింత శ్రీనివాస రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎన్ రాజేంద్ర వరప్రసాద్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్లు సునీత,ప్రచేతన్, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ పరిధిలోని గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.

# సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి



పాలకోడేరు: (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 10 : సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం పాలకోడేరు మండలం పాలకోడేరు విశాల సహకార సంఘము నందు అంతర్జాతీయ సహకార దినోత్సవము - 2025 సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మెడికల్ క్యాంపు సదుపాయమును సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘం కంప్యూటరైజేషన్ త్వరిత గతిన పూర్తిచేయాలని, సంఘ అభివృద్ధి మరియు రైతుల కొరకు ఇంకా ఎక్కువ సహాయపడే విధంగా కార్యక్రమములు చేపట్టాలని, మెడికల్ షాపులు, సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేసి సంఘ వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి యం.నాగరాజు, విభాగ సహకార అధికారి, కో-అపరేటివ్ ఎడ్యుకేషనల్ అధికారి, విశాల సహకార సంఘ కార్యదర్శి, పాలకోడేరు గ్రామ సర్పంచి, గ్రామ రైతులు, వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.




# రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం



టి.నరసాపురం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 10 : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం ధ్యేయంగా ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ టి .సాయి బాబా చెప్పారు. స్థానిక రైతు సేవా కేంద్రం ద్వారా రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూటమి నాయకులతో కలసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల నుండి మోసపోకుండా ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. అనంతరం వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి మణి కుమారి, వ్యవసాయ అధికారిణి బి సుమలత, విద్యాశాఖాధికారిణి ఎస్ కళ్యాణి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీ రామమూర్తి,జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, జనసేన పార్టీ ఫోగ్రాం కమిటీ నాయకులు చింతలపూడి నవీన్ పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

భీమవరం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 10 : భీమవరం ASR సెక్షన్ పరిధిలో లోని 33/11కె వి రాయలం విద్యుత్ ఉపకేంద్రము పరిధిలో 11 కె వి రాయలం భీమవరం టౌన్ ఫీడర్ పై చెట్లు,కొమ్మలు, తొలగించుట కొరకు 11-04-2025లిశుక్రవారం ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 12.00 వరకు లి గొల్లవాణితిప్ప రోడ్, ప్రకాష్ నగర్,రామలక్ష్మణ్ నగర్, పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ.ఈ)ఎన్. వెంకటేశ్వర రావు తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు

భీమవరం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 10 :భీమవరం కొవ్వాడ లోని 33/11కె వి కొవ్వాడ విద్యుత్ ఉపకేంద్రము పరిధిలో 11 కె వి నరసింహపురం ఫీడర్ పై చెట్లు,కొమ్మలు, తొలగించుట కొరకు 11-04-2025లిశుక్రవారం ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 12.00 వరకు ఉండి రోడ్, అరేటి నగర్, రాజీవ్ నగర్ కాలనీ, సీతారాం నగర్,ఏరియా లోని కొన్ని ప్రాంతాలకులి మరియు లి నరసింహపురం గ్రామానికి పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ.ఈ)ఎన్. వెంకటేశ్వర రావు తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు

# నేటి నుండి శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవ వేడుకలు

## రెండు రోజులు జరగనున్న హెూమాలు, శాంతి కల్యాణం, మహా అన్న సంతర్పణ

## మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో విశేష హెూమాలు, పూజలు.హాజరుకానున్న ప్రముఖులు




భీమవరం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 10 : నేటి నుండి రెండు రోజుల పాటు శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, ఆలయ ధర్మ కర్తలు ఒక ప్రకటనలో తెలియ చేశారు.శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని పంతొమ్మిదవ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 12 వ తేదీ వరకు శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల ఆస్థాన పండితులు,రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన వేద పండితులు పాల్గొంటారని శిద్దా రాఘవరావు తెలిపారు.శ్రీ హరిహర క్షేత్రంలో రెండు రోజులపాటు జరిగే హెూమాలు,విశేష పూజా కార్యక్రమాలు, అయ్యప్పస్వామి మహా పడి భజన,మహా పూర్ణాహుతి,నగరోత్సవం, శాంతి కల్యాణంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని శిద్దా రాఘవరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు







భీమవరం ఏప్రిల్ 10 : శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని పసుపులేటి వారి వీధిలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొన్నారు. స్వామివారికి పూజ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు ను కమిటీ సభ్యులు సత్కరించారు.

# తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు ఉచితంగా.. టీటీడీ స్పెషల్ ప్యాకింగ్‌తో

అమరావతి :తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను ఉచితంగా అందిస్తున్నారు. ఈ మేరకు టీటీడీ స్పెషల్ ప్యాకింగ్‌తో సిద్ధం చేశారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ %-% 2లో శ్రీవారి సేవకులు లడ్డూలను ప్యాకింగ్ చేశారు. మొత్తం 70వేల లడ్డూలను సిద్ధం చేసి పంపించారు. కడప జిల్లా ఒంటిమిట్టలో కొలువై ఉన్న సీతారాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ శ్రీవారి లడ్డూలను ప్రసాదంగా అందిస్తారు.ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణానికి వచ్చే భక్తులకు టీటీడీ తీపికబురు చెప్పింది. శుక్రవారం జరిగే కళ్యాణానికి వచ్చే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమయ్యాయి. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ %-% 2లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్ నిర్వహించారు. డిప్యూటీ ఈవో (జనరల్) శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలలో శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. కడపజిల్లా ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
సీతారామకళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ అదనపు ఈవో
ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న శ్రీసీతారాముల కల్యాణం ఏర్పాట్లను టీటీడీ తిరుపతి జేఈవో వి. వీరబ్రహ్మంతో కలసి టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీకోదండరామ స్వామి కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న సందర్భంగా, ఒంటిమిట్టలో ముఖ్యమంత్రివర్యులు పర్యటించే ప్రాంతాలను ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి పరిశీలించారు. ముందుగా ఒంటిమిట్టలోని టీటీడీ అతిథి గృహం వద్ద ముఖ్యమంత్రివర్యులు బస చేసే గదులలో ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ కోతలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాలలో పచ్చదనం, పుష్పాలంకరణలు తాజా పుష్పాలతో ఏర్పాటు చేయాలన్నారు.అటు తర్వాత టీటీడీ అతిథి గృహం నుంచి ఆలయం వరకు పరిసర ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయంలోపుల ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో నిల్వ వున్న సామాగ్రి, వస్తువులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆలయం అంతా కలియ తిరిగారు. ఆలయం నుండి కళ్యాణ వేదిక వరకు విద్యుత్ కాంతులు, పుష్పలంకరణలలో రాజీ లేకుండా నాణ్యంగా పనులు చేపట్టాలని కోరారు. అధికారులు సమన్వయంతో జిల్లా యంత్రాంగం, టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. భక్తులు అందరికి అన్నప్రసాదాలు, స్వామివారి కళ్యాణ తలంబ్రాలు, శ్రీవారి లడ్డు ప్రసాదం, త్రాగునీరు, మజ్జిక పంపిణీ చేస్తామని చెప్పారు. భక్తుల రద్దీకి తగ్గట్లు జిల్లా రెవిన్యూ, పోలీసు, స్థానిక పంచాయతీ, టీటీడీ అధికారులు సమిష్టిగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ ప్రాంతాలలో మరింత అప్రమత్తంగా అధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఏపీలో స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులకు గుడ్‌న్యూస్.. జూన్ 12న పక్కా ఉచితంగానే.. రెడీగా ఉండండి

అమరావతి : ఏపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళన చేస్తోంది. ఈ క్రమంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొన్ని మార్పులు తీసుకొస్తోంది.. విద్యార్థుల కోసం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో కిట్లను ఉచితంగా పంపిణీ చేయబోతోంది. ఈ మేరకు జిల్లాలవారీగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఆ కిట్‌లలో ఏముంటాయి.. ఎప్పటి నుంచి అందజేయబోతున్నారో వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు తీపికబురు చెప్పింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం విద్యావిధానంలో విప్లవాత్మక మార్పుల్ని తీసుకొస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లలో సౌకర్యాల కల్పనతోపాటుగా వారికి అవసరమైన కిట్లను కూడా అందించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు జూన్ 12న 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' పేరిట కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది.. దీని కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లో టెక్ట్స్ బుక్స్, వర్క్‌బుక్‌లు, డిక్షనరీ, నోట్ బుక్స్, యూనిఫామ్, బ్యాగులు, బూట్లు, బెల్టులు ఉంటాయి. ఈ మేరకు జిల్లాస్థాయిలో ఈ కిట్ల పంపిణీకి సంబంధించి.. సమగ్రశిక్షా ఏపీసీ అధ్యక్షుడిగా, సీఎంవో కన్వీనర్‌గా, జీసీడీవో, ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఏఎల్ఎస్సీవోలు సభ్యులుగా వ్యవహరిస్తారని అధికారులు తెలిపారు. ఈ కమిటీ జిల్లా కేంద్రంతో పాటుగా మండలస్థాయిలో స్టాక్ పాయింట్లను గుర్తించి పర్యవేక్షణ, ఫైల్స్ నిర్వహణ చేయడంతో పాటుగా రోజువారిగా ఆ రిపోర్ట్లను ఉన్నతాధికారులకు పంపాలి.ఈ కమిటీల ద్వారా విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.. స్కూల్స్ తెరిచే నాటికి అన్నిరకాల పుస్తకాలు, సామగ్రి అందిస్తామని చెబుతున్నారు అధికారులు. ఎంఈవో-2 మండలస్థాయిలో కమిటీకి అధ్యక్షుడిగా ఉంటారు. 'ఎంఈవో-1, మండల ఇంజినీరు, ఎంఐఎస్ సమన్వయకర్త, డేటా ఎంట్రీ ఆపరేటర్, సీఎంఆర్టీతో సహా మరో ముగ్గురు సభ్యులు ఉంటారు. కిట్లను మండల స్టాక్ పాయింట్‌కు చేర్చడం, సరిచూసి రసీదులు అందజేయడం, యాప్‌లో అప్లోడ్ చేయడం, పాఠశాలకు చేర్చటం, పర్యవేక్షణ, రోజువారీ నివేదికలు, రికార్డుల నిర్వహణ బాధ్యతలు వీరు చేయాల్సి ఉంటుంది' అని తెలిపారు అధికారులు. ఆ తర్వాత స్కూల్ స్థాయిలో ఉండే కమిటీలో హెడ్‌మాస్టర్ అధ్యక్షుడిగా.. క్లాస్ టీచర్‌తో పాటుగా మహిళా పోలీస్, పేరెంట్ కమిటీ నుంచి ఇద్దరు ప్రతినిధులు, గ్రామ విద్యా సహాయకుడు సభ్యులుగా ఉంటారు. వీరంతా విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. అంతేకాదు ప్రభుత్వం అందిస్తున్న కిట్‌లోని వస్తువులపై ఎలాంటి రాజకీయపరమైన రంగులు, పేర్లు ఉండవని గతంలోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## ఏపీకి పిడుగులాంటి వార్త.. ఈ ప్రాంతాలకు బిగ్ రెయిన్ అలెర్ట్..

అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ఉత్తర- ఈశాన్య దిశగా తిరిగి వచ్చి, 24 గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనపడే అవకాశం ఉందంటున్నారు అధికారులు. దీని ప్రభావంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందంటున్నారు అధికారులు. రేపు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.నిన్న నమోదైన ఉష్ణోగ్రత వివరాలు ఒకసారి చూస్తే.. కర్నూలు జిల్లా ఉలిందకొండలో అత్యధికంగా 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రకాశం జిల్లా దరిమడుగలో 40.3 డిగ్రీలు, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 40.1 డిగ్రీలు, కడప జిల్లా అమ్మలమడుగులో 39.9 డిగ్రీలు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎర్రంపేటలో 38.7 డిగ్రీలు, అమరావతిలో 38.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతల నమోదయ్యాయి.తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులపై ఆ శాఖ అధికారి ధర్మరాజు కీలక విషయాలు వెల్లడించారు. వాతావరణంలోని మార్పులతో పగలు ఎండలు, రాత్రి వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. ఉత్తర భారత నుంచి దక్షిణ భారతం వైపు పొడి వాతావరణంతో కూడిన ఈదురు గాలులు వీస్తున్నాయని తెలిపారు. ఇక.. రాబోయే రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని ప్రకటించారు.

## హైదరాబాద్ వాసులూ అలర్ట్.. ఇకపై అలా చేస్తే రూ. 5 వేల ఫైన్.. వివరాలు ఇవిగో!

హైదరాబాద్: హైదరాబాద్‌లో నల్లాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టబోతోంది జలమండలి. మోటార్ల ద్వారా నల్లా నీటిని తోడేస్తున్న తోడేళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మోటార్ ఫ్రీ టాప్ వాటరే లక్ష్యంగా రంగంలోకి దిగబోతున్నాయి ప్రత్యేక బృందాలు. నల్లాకు మోటార్లు బిగించి నీటిని తోడుతున్నట్టు తేలితే.. మొత్తంగా కనెక్షన్ కట్‌చేసి.. ఐదువేల రూపాయలు జరిమానా విధించనున్నారు.నీటి సరఫరాలో లో-పెషర్‌కు చెక్ పెట్టడమే లక్ష్యంగా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ స్పెషల్ డ్రైవ్ చేపడుతోంది. లైన్‌మెన్ దగ్గర్నుంచి ఎండీ వరకు ఏప్రిల్ 15నుంచి ఫీల్డ్‌లోకి వెళ్లాలని నిర్ణయించారు. వేసవిలో నీటి కొరత రాకుండా జలమండలి అధికారులు చర్యలు చేపడుతున్నారు. అలాగే, నీటి వృథా చేసేవారిపైనా దృష్టిపెట్టబోతోంది. శుద్ధిచేసి సరఫరా చేస్తున్న నీటిని వృథా చేస్తూ.. ఇతర అవసరాలకు ఉపయోగించేవారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించింది జలమండలి. నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు.ఇప్పటికే హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది. రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృథా చేయకూడదని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోంది. కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరుతున్నారు.అదే విధంగా అన్నీ సర్కిల్ సీజీఎం, డివిజన్ జీఎం, డీజీఎం, సెక్షన్ మేనేజర్లతో కూడా జూమ్ మీటింగ్ నిర్వహించి నీరు సరఫరాలో సాధారణ ప్రెషర్ ఉండే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని జలమండలి ఎండీ ఆదేశించారు. ఇందుకు ప్రత్యేకంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో కార్యాచరణ ప్రకటించారు.వేసవిలో 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' లక్ష్యంగా నాలుగు దశల తనిఖీలకు జలమండలి సిద్ధమైంది. నల్లా నీటి సరఫరాలో లో పెప్రర్‌కు చెక్ పెట్టి సాధారణ స్థాయి వత్తిడితో నీటి సరఫరా జరిగే విధంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో ఏప్రిల్ 15(మంగళవారం) నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ అమలు శ్రీకారం చుట్టాలని నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో నల్లానీటి సరఫరా సమయంలో లైన్‌మెన్ నుంచి ఎండీవరకు పర్యటించి తనిఖీలు నిర్వహించనున్నారు. వేసవి ముగిసే వరకు అకస్మిక తనిఖీలు కొనసాగనున్నాయి.




-మొదటిదశలో లైన్‌మెన్లు వాటర్‌వాల్వ్ తిప్పగానే సరఫరా చేసే లైన్లలో కనెక్షన్ టూ కనెక్షన్ పరిశీలించి వాటర్ ప్రెషర్, మోటర్ల వినియోగాన్ని గుర్తిస్తారు.
- రెండో దశలో మరుసటిరోజు (రోజు విడిచి రోజు) సెక్షన్ మేనేజర్ అదే లైన్‌లో నల్లా నీటిసరఫరా.. మోటర్ల వినియోగాన్ని గుర్తించి నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి తక్షణమే మోటర్ సీజ్ చేస్తారు.క్యాన్ నెంబర్‌ను బ్లాక్ లిస్టులు పెడుతారు. ఆ తర్వాత లైన్ల వారిగా (క్యాన్‌నెంబర్ల జాబితా)తో 'మోటర్ ఫ్రీ టాప్‌వాటర్' లైన్లుగా జీఎంలకు ఆన్‌లైన్ నివేదిక సమరిస్తారు.
- మూడో దశలో మేనేజర్ల నివేదిక ఆధారంగా జీఎంలు క్షేత్ర స్థాయిలో లైన్లను ర్యాండమ్‌గా పరిశీలించి సంతృప్తి వ్యక్తమైతే సీజీఎంలకు నివేదిక సమర్పిస్తారు. అక్కడ నుంచి డెరెక్టర్, డైరెక్టర్‌నుంచి మేనేజింగ్ డైరెక్టర్ లాగిన్ కు రోజువారిగా ఆన్‌లైన్ నివేదిక సమర్పిస్తారు.
- నాలుగో దశలో ఆ నివేదికలను బట్టి క్రాస్ చెక్ కోసం సీజీఎం, డైరెక్టర్, ఎండీలు క్షేత్ర స్థాయిలో ర్యాండమ్‌గా తనిఖీలు నిర్వహిస్తారు. జరిమానాలు విధించడం, మోటర్లు సీజ్ చేయడం కొనసాగిస్తారు.మోటర్ ఫ్రీ టాప్ వాటర్ సర్వేలో ఏ స్థాయిలో కూడా సమగ్ర పరిశీలన జరపకుండా తప్పుడు నివేదిక సమర్పిస్తే మాత్రం ఆ స్థాయి అధికారి పనితీరు అంచనా వేసి ర్యాంకింగ్ విధించడంతోపాటు మోమోను జారీ చేయాలని జలమండలి నిర్ణయించింది.

అదేవిధంగా ప్రధానకార్యాలయంలో ఏర్పాటు చేసే డ్యాష్ బోర్డులో ఆన్‌లైన్ ఆధారంగా ప్రతిరోజు నివేదికలను పర్యవేక్షిస్తారు. ఇప్పటికే వాటర్ వాల్వ్‌ను జీయోట్యాంగింగ్ చేసి ఆన్‌లైన్ లాగిన్‌కు అనుసంధానం చేశారు. సెక్షన్‌నంచి ఎండీ వరకు పర్యవేక్షించేందుకు వెసులు బాటు కల్పించారు.నీటి నల్లాలకు మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారికి జరిమానా విధించడానికి, జలమండలి సరఫరా చేస్తున్న నీటిని తాగు నీటికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా నీటి నల్లాలకు మోటార్లను బిగించినా, తాగడానికి కాకుండా ఫ్లోర్లు కడగడం, వాహనాలు శుభ్రం చేయడం, గార్డెనింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఓవర్ ఫ్లో, నిర్మాణ పనుల కోసం నీటిని వృథా చేస్తే జరిమానా విధించడానికి ఈ యాప్ ని రూపొందించారు.రెండు రోజుల్లో ఈ యాప్ ని జీఎం నుంచి క్షేత్ర స్తాయిలోని లైన్ మెన్ల వరకు అందరికి అందుబాటులోకి తెస్తారు. వీరు ఆ ప్రాంతాల్లో ఇల్లీగల్ మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారిని, నీటి వృధా చేస్తున్న వినియోగదారులను గుర్తించి ఫోటోతో సహా యాప్ లో అప్లోడ్ చేయడం.. సదరు కనెక్షన్ గుర్తించి ట్యాగ్ చేయడంతో వెంటనే ఆ కన్స్యూమర్ కనెక్షన్ నెంబర్ పై జరిమానా మంజూరు చేయడంతో సదరు వినియోగదారుడి కనెక్షన్ అకౌంట్ కు పెనాల్టీ జమ అవుతుంది. అలాగే ఈ మొత్తం మే నెల బిల్ లో చెల్లించేలాగా రూపొందించారు. అనంతరము రెండో దశలో నీటి సంరక్షణ కోసం చేసేందుకు ఏ పౌరులకు సైతం వాలెంటర్ గా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తారు.

## ఏపీకి రూ.1.35 లక్షల కోట్ల భారీ పరిశ్రమ.. ఆ జిల్లాకు మహర్దశ, క్యాప్టివ్ పోర్టుకు అనుమతి

అమరావతి : ఏపీకి మరో భారీ పరిశ్రమ వస్తోంది.. రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటుకానుంది. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ స్టీల్స్ నిర్మించనున్న ఉక్కు పరిశ్రమకు సంబంధించి క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకు ఇటీవల కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే తాజాగా మరో కీలక ముందడుగు పడింది. మెస్సర్స్ ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ స్టీల్ ఫ్యాక్టరీకి సంబందించి క్యాప్టివ్ పోర్టుకు ప్రభుత్వం అనుమతించింది.ఏపీకి మరో భారీ పరిశ్రమ రాబోతోంది..



అనకాపల్లి జిల్లాలో మెస్సర్స్ ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ స్టీల్ ఫ్యాక్టరీని .1,35,000 కోట్లతో స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు అనకాపల్లి జిల్లా డీఎల్ పురం దగ్గర వాటర్ ఫ్రంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్‌కు క్యాప్టివ్ పోర్టు నిర్మాణం కోసం కేటాయంచారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అక్కడ 2.9 కిలోమీటర్ల వాటర్‌ఫ్రంట్ పొడవు ప్రాంతాన్ని పోర్టు నిర్మాణానికి అనుమతించింది.ఇండియన్ నేవీకి చెందిన నేవల్ ఆల్టర్నేటివ్ ఆపరేటింగ్ బేస్ (ఎన్ఏఓబీ) రాంబిల్లి పోర్టు ఏర్పాటుకు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం.. 3 నాటికల్ మైళ్ల బఫర్ జోన్‌కు వెలుపల కేటాయించిన ప్రాంతం ఉందని తెలిపారు. అయితే కేంద్ర రక్షణ, హెూం, షిప్పింగ్ మంత్రిత్వ శాఖలతోపాటు మిగిలిన చట్టబద్ధమైన ఏజెన్సీల నుంచి అవసరమైన ఎన్ఓసీ/క్లియరెన్స్‌లను పోర్టు నిర్మాణానికి ఆర్సెలార్ మిత్తల్ సంస్థ అనుమతులు పొందాలన్న నిబంధన కూడా ఉంది.'రాష్ట్ర అభివృద్ధి పారిశ్రామికంగా పరిగణనలోకి తీసుకుని వాణిజ్యాన్ని సులభతరం చేయడంతోపాటు పెట్టుబడులను ఆకర్షించడం, లాజిస్టిక్ సామర్థ్యం పెంచుకునేందుకు క్యాప్టివ్ పోర్టు అవసరం ఉంది' అని ప్రభుత్వం అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు దీనికోసం కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్‌తో కుదుర్చుకున్న రాయితీ ఒప్పందంలోని క్లాజ్ నంబరు 30.1.1లో 'కాంపిటేటివ్ పోర్టును ప్రారంభించడంపై' విధించిన ఆంక్షలను కూడా సవరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల్లో కొన్ని నిబంధనలను సంస్థ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపింది.మెస్సర్స్ ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ స్టీల్ ఫ్యాక్టరీని రెండు దశల్లో ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటును ఏర్పాటు చేయనుంది. 2029 నాటికి మొదటి దశలో 7.3 ఎంఎంటీపీఏ ప్లాంటును పూర్తిచేస్తుంది.. మొత్తం 20 వేల మందికి ఉపాధి కల్పించాలని భావిస్తున్నారు. 'ఏపీ మారిటైం బోర్డు నిర్దేశించిన ప్రకారం.. ఆయా భూములకు లీజు చెల్లించి, ఆ మొత్తాన్ని నిబంధన మేరకు తిరిగి క్లెయిమ్ చేసుకోవాలి. వాటర్‌ఫ్రంట్ రాయల్టీ, ఇతర బకాయిలు చెల్లించాలి' అని ప్రభుత్వం తెలిపింది.

# కువైట్‌లో కాకినాడ మహిళపై యాసిడ్ అటాక్..

అమరావతి : భర్త మరణంతో కుటుంబానికి ఆమె అండగా నిలబడాలని నిర్ణయించుకుంది. అందుకే కష్టం అయినా కానీ జీవనోపాధి కోసం కువైట్ పయనం అయ్యింది. రెండు నెలల క్రితం వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఒక ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లింది. అక్కడ ఓ ఇంట్లో పనిచేస్తే 150 దీనార్లను వేతనంగా ఇస్తారని ఒప్పందం కుదిరింది. కట్ చేస్తే ఇస్తామని హామీ ఇచ్చిన జీతం ఇవ్వకపోవడంతో ఇదేంటని ప్రశ్నించింది. దాంతో ఆమెపై యాసిడ్ తో దాడి చేయడమే కాకుండా పిచ్చి ఆసుపత్రిలో చేర్పించారు. హాస్పిటల్ సిబ్బంది బాధితురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఈ విషాద గాథ వెలుగులోకి వచ్చింది.ఈ దారుణ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాకినాడ జిల్లా ఈ.కొత్తపల్లి మండలం పొన్నాడకు చెందిన కాకాడ లక్ష్మి భర్త మృతి చెందడంతో కుటుంబ పోషణ కోసం 2 నెలల క్రితం కడప జిల్లాకు చెందిన ఓ ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లారు. ఉద్యోగంలో చేరే ముందు నెలకు 150 దీనార్లు వేతనంగా ఇస్తామని చెప్పారు. అయితే తీరా అక్కడకి వెళ్లిన తర్వాత 100 దీనార్లు ఇవ్వడంతో ఇదేంటని ఆమె యజమానులను ప్రశ్నించింది.దాంతో వారు కోపంతో లక్ష్మిపై యాసిడ్ పోసి, పిచ్చాసుపత్రిలో చేర్పించారు. పది రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. బాధితురాలు కోలుకున్న తర్వాత జరిగిన విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి చెప్పింది. దీంతో వారు ఆమెతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



చేయించారు. అలాగే, కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇచ్చారు. అయితే లక్ష్మి పాస్‌పోర్టు యజమానుల వద్ద ఉండిపోవడంతో, తమపై పెట్టిన కేసును వెనక్కి తీసుకుంటేనే దానిని తిరిగి ఇస్తామని వేధిస్తున్నట్టు లక్ష్మి వాపోతుంది.ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక ఆసుపత్రిలోనే మగ్గిపోతోంది ఆ మహిళ. లక్ష్మిని కువైట్‌కు పంపిన ఏజెంట్‌ను సంప్రదిస్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి లక్ష్మిని ఆదుకో వాలని.. స్వదేశానికి తీసుకురావాలని వేడుకుంటున్నారు.

## 4 రోజుల్లో నిశ్చితార్థం, వచ్చే నెలలో పెళ్లి..

## సచివాలయ మహిళా ఉద్యోగి అనుమానాస్పద మృతి

నిడదవోలు: తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ పరిధిలో విషాదకర ఘటన జరిగింది. స్థానికంగా వార్డు సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నెల్లి కరుణ సోమవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. మరో నాలుగైదు రోజుల్లో నిశ్చితార్థం.. వచ్చే నెలలో పెళ్లి జరగాల్సి ఉండగా ఆమె ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కరుణ తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఆ యువతి వార్డు సచివాలయంలో ఉద్యోగి.. మరో నాలుగైదు రోజుల్లో నిశ్చితార్థం.. వచ్చే నెలలో పెళ్లి కూడా ఫిక్స్ చేశారు. ఇంతలో ఏం జరిగిందో ఏమో ఆమె ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు 9వ వార్డు సచివాలయంలో కోరుమామిడికి చెందిన నెల్లి కరుణ పనిచేస్తున్నారు. ఆమె సోమవారం సాయంత్రం వరకు సచివాలయంలో విధులు నిర్వహించారు. ఆ తర్వాత ఆమె ఇంటికి చేరుకున్నారు.. ఆ తర్వాత రాత్రి 7 గంటల సమయంలో చర్చికి వెళ్లారు. అక్కడ ప్రార్థనల అనంతరం తిరిగి 8 గంటల సమయంలో ఇంటికి వచ్చారు.ఆ తర్వాత తనకు కడుపునొప్పిగా ఉందని చెప్పిన కరుణ.. వాష్‌రూమ్‌కి వెళ్లి, కళ్లు తిరుగుతున్నాయని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంట్లోనే పడిపయారు. కంగారుపడిన కుటుంబసభ్యులు వెంటనే ఆమెను కారులో నిడదవోలులో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. కానీ ఆమె అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు గుర్తించారు. కరుణ మరణంపై తల్లి సూర్యకుమారి ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు అనుమానాస్పదమృతిగా కేసు నమోదు చేశారు.కరుణ సోమవారం సాయంత్రం వరకు సరదాగా కనిపించారు.. సచివాలయంలో కూడా యాక్టివ్‌గా ఉన్నట్లు తోటి ఉద్యోగులు చెబుతున్నారు. ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే ఆమె చనిపోయారన్న నిజాన్ని తోటి ఉద్యోగులు నమ్మలేకపోయారు. ఆస్పత్రి దగ్గర కరుణ మృతదూహాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు.. అలాగే యువతి సొంత ఊరు కోరుమామిడిలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. కరుణ సచివాలయ విధి నిర్వహణలో ఎంతో యాక్టివ్‌గా ఉండేవారని అధికారులు చెబుతున్నారు. అలాగే కరుణ మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కరుణకు ఇటీవల సమీప బంధువుతో వివాహం నిశ్చయమైంది. మరో నాలుగైదు రోజుల్లో నిశ్చితార్థం.. మే నెలలో పెళ్లి కూడా చేయాలని భావించారు. ఇలాంటి సమయంలో ఆమె మరణం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. నిడదవోలు ఆస్పత్రిలో కరుణ మృతదేహాన్ని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.. కరుణ మృతిపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించారు.

## ఏపీలో ఆ నగరానికి కొత్తగా రెండో బైపాస్..

అమరావతి :ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధానంగా రోడ్లకు సంబంధించిన పనుల్ని చేపట్టింది.. తాజాగా కేంద్రం సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా నేషనల్, స్టేట్ హైవేలు.. బైపాస్‌లు, ఫ్లై ఓవర్లు, ఆర్వోబీలను నిర్మిస్తోంది. ఈ మేరకు తాజాగా మరో బైపాస్ రోడ్డు నిర్మాణం తెరపైకి వచ్చింది. ప్రకాశం జిల్లా ఒంగోలులో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు బైపాస్ ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పాత రోడ్ల రిపేర్ వర్క్‌లను పూర్తి చేస్తూనే.. కొత్తగా రోడ్ల నిర్మాణం, అవసరమైన చోట్ల కొత్తగా బైపాస్‌లు, ఫ్లై ఓవర్లు, ఆర్వోబీల నిర్మాణానికి సిద్ధమవుతోంది. అలాగే నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలపై కూడా దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా ఒంగోలుకు మరో బైపాస్ నిర్మించాలనే ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి.. నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేలా.. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా పశ్చిమం వైపు బైపాస్ రోడ్డు నిర్మాణంపై ఫోకస్ పెట్టారు. ఒంగోలులోని కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, అధికారులు సమావేశం అయ్యారు.ఒంగోలు పశ్చిమ బైపాస్ నిర్మాణంపై దృష్టిపెట్టినట్లు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటుగా ప్రమాదాలను తగ్గించి, గ్రానైట్ రవాణా చేసే వాహనాలు నగరం బయట నుంచి మళ్లించేలా ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. ఒంగోలుకు సమీపంలో ఉన్న త్రోవగుంట నుంచి ఒంగోలు దాటిన తర్వాత వచ్చే పెళ్లూరు వరకు పశ్చిమ వైపున బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఉండే అవసరాలను దృష్టిలో ఉంచుకొని బైపాస్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని ఎంపీ అధికారులకు సూచించారు. ఈ బైపాస్‌కు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను సంప్రదించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.సంతనూతలపాడులో ట్రాఫిక్ రద్దీని, గ్రానైట్ రవాణా చేసే పెద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాల్సిన అవసరం ఉందని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ తెలిపారు. ఈ పశ్చిమ బైపాస్ నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌ను రూపొందించేటప్పుడు ఆయా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారుల్ని కోరారు. కొత్తగా ప్రతిపాదిస్తున్న పశ్చిమ బైపాస్ నిర్మాణ వ్యయం, సామాజిక, పర్యావరణ, ఇంజనీరింగ్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు రూపొందిస్తామని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, అధికారులు పాల్గొన్నారు.

## శవం మిస్టరీని మడతెట్టేసిన ఫోన్ కాల్.. దెబ్బకు సీన్ సితారయ్యింది..

హైదరాబాద్:హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న గాంధీనగర్‌లో అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో ఎన్నో అనుమానాలు. కానీ నో డౌట్.. హత్యే.. ఇంట్లో ఇంకా ఎవరున్నారు..? సామాన్లున్నాయి. కుటుంబం వుందనే ఆనవాళ్లున్నాయి. మరి మనుషులేరి? అంటే కుటుంసభ్యులను కట్టేసి ఈ దారుణానికి పాల్పడ్డారా? మరో రూమ్‌లో చూస్తే పోలా? ఇక్కడా ఎవరూ లేరూ. మెట్ల పై నుంచి అతను కిందకు వెళ్లాక దాడి చేశారా?ఇక్కడే చంపేసి శవాన్ని ఈడ్చుకొచ్చి సంప్‌లో పడేశారా? ఇలా ఎన్నో అనుమానాలు..ఎంతటి నేరస్తుడైనా ఏదో ఒక్క చిన్న క్లూ వదలక మానడు.మరి ఇక్కడ అలాంటి ఆధారాలు ఏమున్నాయి. ఉంటాయి. డెఫినెట్‌గా ఏదో ఒక క్లూ దొరకాల్సిందే..లెట్స్ చెక్.. ఎంత గాలించినా.. ఎంత తర్జనపడ్డ చిన్న క్లూ కూడా దొరకలేదు. ఎందుకంటే అసలు అక్కడ విచారణే జరగలేదు. కానీ. కానీ అక్కడ శవం ఉన్నది నిజం. హత్య జరిగిందన్నది నిజం. ఇరుగు పొరుగు కూడా ఆ నిజం తెలియదు. కంప్లేంట్ అంది వుంటే కదా ఖాకీలొచ్చేది? రావడం ఆలస్యం కావచ్చు. కానీ పోలీసులు ఇక్కడకు రావడం మాత్రం పక్కా అనుకున్నారు స్థానికులు.ప్లేస్ ఛేంజ్.. సీన్ ఛేంజ్. ఓవర్ టు అల్వాల్ పోలీస్ స్టేషన్.ఇక్కడ జరుగుతోంది అసలు ఇన్వెస్టిగేషన్. సత్నాసింగ్ మిస్సింగ్ కేసును ఛాలెంజింగ్‌గా తీసుకున్నారు పోలీసులు. అతని కుటుంబసభ్యుల ఇచ్చిన వివరాలను సీరియస్‌గా స్టడీ చేస్తున్నారు. చాలా సార్లు సమస్యల్లో నుంచే సమస్యకు పరిష్కారం దొరకుతుంది. కంప్లేంట్‌లో అలాంటి క్లూ ఏదైనా దొరుతుందా%% అని ఆలోచన పడ్డారు పోలీసులు. అప్పుడే పోలీసు అధికారి ఒక ఫోన్ కాల్ లిఫ్ట్ చేశారు. కంప్లేంట్ కాపీలో క్లూ దొరకలేదు. బట్ కంప్లేయనర్స్ నుంచి వచ్చిన ఫోన్ కాల్‌లో కీలక సమాచారం తెలిసింది. వెదకబోయిన తీగ కాల్‌కు తగులుతుందని ఆఫీసర్ గట్ ఫీలింగ్. నెక్స్ట్ ఏం చేయాలో ఐడియా ఫ్లాషయింది. ఫైల్ క్లోజ్ చేశారు తాము అనుకున్నదే జరగబోతుందా? ప్లాన్ బి అమలు చేయాలా? సత్వాల్ సింగ్ మిస్సయ్యాడా? ఫైనాన్షియర్ కాబట్టి, కిడ్నాప్ చేసే అవకాశాలున్నాయి. కానీ బెదిరింపు కాల్స్ ఏవీ రాలేదు. కిడ్నాప్ చేస్తే గదిలో కూర్చుబెట్టి మర్యాదలు చేయరు కదా. ఒక వేళ నిజంగానే కిడ్నాప్ చేసి వుంటే..ఈపాటి కాల్స్ వచ్చి వుండాలి.రాలేదంటే అర్థం ఏంటీ..? అంటే అతన్నేమైనా చేశారా.. అదే నిజమై వుంటే..ఆ అవసరం ఎవరికి వుండి వుంటుంది. శత్రువులున్నారా? లేక మరేదైనా కోణం ఉందా? ఎన్నో కేసుల్ని ఛేదించిన ఆఫీసర్‌లో రకరకాల ఆలోచనలు. ఫైనల్‌గా ఓ నిర్ణయానికి వచ్చారు పోలీస్సు. ఆరోజుకు ఫైల్ క్లోజయింది.సత్వాల్ సింగ్ మిస్సింగ్ కేసు మిస్టరీ త్వరలోనే బ్రేక్ చేస్తామనే నమ్మకం కుదిరింది పోలీసులకు. నేరుగా పోలీసుల బృందం అల్వాల్‌లో సత్వాల్ సింగ్ ఇంటికి వెళ్లింది. ఇంట్లో అంతా నిశ్శబ్దం. సత్వాల్ జాడ కోసం వారం రోజులుగా ఎదురుచూస్తున్నారు. అతనికి ఏమైంది? ఎలా వున్నాడు? ఇంటిల్లిపాదిలో ఆందోళన.. పప్పా ఎప్పుడొస్తాడని పిల్లల బాధలో వున్నారు. సత్వాల్‌సింగ్ కాల్‌డేటాను పరిశీలించారు పోలీసులు. కానీ అందులో అనుమానాస్పద కాల్స్ ఏవీ లేవు అని ఎంక్వియరీలో నిర్దారణయింది. కాల్‌డేటాతో కేసు ను ఛేధించుకున్న హోప్స్ పోయాయి. పోయాయని అనుకున్నారే..గానీ పోలేదు. ఒక్క ఫోన్ కాల్.. మిస్టరీని ఛేధించింది.కట్ చేస్తే.. ఇదే ఆఫీసర్ గాంధీనగర్‌లో.. అల్వాల్‌లో ఫైనాన్షియర్ సత్వాల్ సింగ్ మిస్సింగ్‌కు.. గాంధీనగర్‌లో మర్డర్‌కు లింక్ వుంది. రెండు కేసులు ఒక మిస్టరీ అనుకుంటే మీ లెక్క తప్పినట్టే. ఒకే కేసు ఒకే మిస్టరీ. అదేంటని కూపీలాగితే ఎంక్వయరీ టీ షాప్ పై ఫోకసైంది. ఛాయ్‌వాలా నవీన్ జంప్. అతని ఇంట్లో శవమైంది మరెవరో కాదు ఫైనాన్షియర్ సత్వాల్ సింగ్.సత్వాల్ సింగ్.. ఫైనాన్షియర్. నవీన్‌కు అప్పు ఇచ్చాడు. అతనూ రెగ్యూలర్ కట్టేవాడే. ఉపాధి కోసం వలస వచ్చి భార్యా బిడ్డలతో అద్దె ఇంట్లో ఉండేవాడు. ఇటీవల ఓ ఇల్లు కొన్నాడు. బిజినెస్ తక్కువ అప్పులు ఎక్కువయ్యాయి. సత్వాల్‌సింగ్‌కు నవీన్‌కు మధ్య గొడవ జరిగింది. ఒకరోజు సత్వాల్ తన బంధువుతో కలిసి గాంధీనగర్ వచ్చాడు. బంధువు అతన్ని డ్రాప్ చేసి వెళ్లాడు. సత్వాల్‌సింగ్, నవీన్ దగ్గరకు వెళ్లి డబ్బు గురించి అడిగాడు.




ఇంట్లో మాట్లాడుకుందామని తీసుకెళ్లాడు నవీన్. ఇక ఆ తరువాత ఏం జరిగి వుంటుందో మీకు అర్థమవుతోంది కదా..ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. కొట్లాట కూడా జరిగింది. నవీన్ కత్తితో దాడి చేశాడు. చంపేసి.. శవాన్ని సంప్‌లో పడేసి.. ఇంటికి తాళం వేసి ఉడాయించాడు. శవం చెప్పదు కదా.. నిజం తెలియదనుకున్నాడు. కానీ శబ్దతరంగాలు అని క్రైమ్ చిత్రాన్ని దృశ్య రూపంలోకి మార్చాయి. అర్థమైంది కదా.. ఒక్క ఫోన్‌కాల్‌తో మిస్టరీ ఛేధించారు పోలీసులు. కాల్ డేటాలో క్లూ దొరకలేదన్నది నిజం. ఫోన్‌కాల్‌తోనే మిస్టరీ రివీలైందన్నది నిజం. అదెలాగంటే.. సత్వాల్ సింగ్, నవీన్ ఇంటికి వచ్చేటప్పటికి అతని బ్యాటరీ చార్జింగ్ అయిపోయి అతని ఫోన్ స్విచ్ఛాప్ అయింది. అక్కడే ఉన్న ఓ వ్యక్తిని రిక్వెస్ట్ చేసి ఇంటికి ఫోన్ చేశాడు. కానీ ఎక్కడ వున్నాడనే విషయం చెప్పలేదు. ఓ గంటలో వచ్చేస్తానని చెప్పి ఫోన్ పెట్టేశాడు. బంధువులకు ఆ విషయం గుర్తుకు వచ్చి పోలీస్ ఆఫీసర్‌కు చెప్పారు. ఆ నెంబర్ ఆధారంగా కూపీలాగితే నవీన్ ఇంటి లొకేషన్ తళుక్కుమంది. వచ్చి చూస్తే ఇల్లు లాక్ చేసి వుంది. బ్రేక్ చేసి లోనికి వెళ్తే.. షాకింగ్ సీన్. సంప్‌లో సత్వాల్ సింగ్ శవమై కనిపించాడు. మరి నిందితుడు నవీన్ ఎక్కడ..? తెలుగు రాష్ట్రాల గట్టు దాటి చెక్కేద్దామనుకున్నాడు. కానీ విశాఖ దాటక ముందే అతన్ని క్యాచ్ చేశారు. అట్లుంటది మరి తెలంగాణ పోలీసింగ్.. హ్యాట్సాఫ్ కొట్టాల్సిందే మరి..!

## బెజవాడ టీడీపీలో బిగ్ బాంబ్..? పేలడమే తరువాయి

అమరావతి : ఎన్టీఆర్ జిల్లా టీడీపీలో విభేదాలు చోటు చేసుకున్నాయా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. పైకి అంతా బాగానే ఉందనిపిస్తున్నప్పటికీ, లోలోపల మాత్రం టీడీపీ నాయకుల మధ్య తీవ్ర విభేదాలు చోటు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా జిల్లాలో కూటమి ప్రభుత్వం క్లీన్‌స్వీప్ చేసింది. అన్నీ స్థానాల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధించారు. అయితే గెలిచిన కొంతకాలానికే నాయకుల మధ్య అధపత్య పోరు మొదలైంది.ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య సఖ్యత లేదని టీడీపీ క్యాడర్ బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విషయంలో పార్టీ అంటిముంటన్నట్టుగానే వ్యవహరిస్తోంది. ప్రభుత్వంలో ఉన్న లోపాలను ఆయన ఎత్తి చూపిస్తున్నందుకే కొలికపూడి శ్రీనివాసరావును



పార్టీ అధినాయత్వం దూరం పెడుతుందనే చర్చ పార్టీలో జోరుగా సాగుతుంది. జగన్‌ను తిట్టడానికి కాదు మనల్ని ప్రజలు ఎన్నుకుంది, వారికి మంచి చేయడానికి అని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు.ఆ తర్వాత కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం విధానంపై కూడా ఆయన తన గళాన్ని విప్పారు. జగన్ ప్రభుత్వంలో కేవలం వైన్స్ షాపుల్లోనే మద్యం అమ్మకాలు జరిగేవని, కానీ ఇప్పుడు బడి, గుడి, బస్ స్టాప్ ఇలా ఎక్కడ పడితే అక్కడ అమ్ముతున్నారని ఆయన సొంత ప్రభుత్వంపైనే విమర్శలు గుప్పించారు. దీంతో పద్దతి మార్చుకోవాలంటూ ఎమ్మెల్యేను విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని హెచ్చరించినట్టు తెలుస్తోంది. అయినా ఆయనలో ఎటువంటి మార్పు రాకపోయే సరికి ఎమ్మెల్యేను పార్టీ కార్యక్రమాలకు దూరం చేసే విధంగా ఎంపీ చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం. అంతేకాదు బుధవారం జరిగిన తిరువూరు ఎస్సీ సెల్ సమావేశానికి ఎమ్మెల్యే కొలికిపూడిని దూరం పెట్టినట్లుగా తెలుస్తోంది. శావల దేవదత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ పాల్గొన్నారు. అయితే నియోజకవర్గ ఎమ్మెల్యే అందునా దళిత ఎమ్మెల్యే కొలికపూడి లేకుండా ఈ సమావేశం జరగడం పై జిల్లా టీడీపీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మొన్న పార్టీ అధినేత చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో ఎమ్మెల్యేను ఆయన పెద్దగా పట్టించుకోలేదు. దీంతో కొలికపూడి శ్రీనివాసరావు కథ టీడీపీలో ముగిసినట్టే అనే చర్చ జోరుగా సాగుతోంది.ఈ విషయం గ్రహించిన ఎమ్మెల్యే ఎంపీపై నేరుగానే విమర్శలు గుప్పిస్తున్నారు.కేశినేని చిన్ని వర్సెస్ తంగిరాల సౌమ్య: మరో టీడీపీ ఎమ్మెల్యే వ్యవహారం కూడా పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. దళిత మహిళా ఎమ్మెల్యేను ఎంపీ అవమానించారనే ప్రచారం జిల్లాలో జరుగుతోంది. నందిగామ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో టీడీపీ తరుఫున తంగిరాల సౌమ్య విజయం సాధించారు. అయితే చంద్రబాబు పర్యటనలో హెలికాప్టర్ వద్దకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెళ్లడానికి అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆమె వర్గం దళిత మహిళా ఎమ్మెల్యేకు పార్టీలో ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ పార్టీ నాయకత్వాన్ని నిలదీస్తున్నారు. దీనిపై వివరణ కోరగా, ఎంపీ కేశినేని చిన్ని సూచించిన పేర్లకు మాత్రమే అనుమతి ఇచ్చామని అధికారులు తెలిపారు. దీంతో ఎంపీపై ఎమ్మెల్యే వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేర్లు ఖరారు చేయడానికి ఎంపీ ఎవరని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సదరు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.కేశినేని చిన్ని వర్సెస్ వసంత కృష్ణ ప్రసాద్: ఇక మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌తో కూడా ఎంపీ చిన్నికి అంతగ పొసగడం లేదని తెలుస్తోంది. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు అయినప్పటికీ, కొండపల్లి వద్ద దొరికే బూడిద విషయంలో ఎంపీ, ఎమ్మెల్యే మధ్య విభేదాలు చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఇలా విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలతో ఎంపీ కేశినేని చిన్ని విభేదాలు కొని తెచ్చుకుంటున్నారనే చర్చ పార్టీలో సాగుతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే జిల్లా టీడీపీ రోడ్డున పడటం ఖాయమని తెలుగు తమ్ముళ్లు చెవులు కొరుక్కుంటున్నారు. దీనిపై అధిష్టానం దృష్టి సారించకపోతే భవిష్యత్తులో పార్టీ మనుగడ కష్టతరం అవుతుందనే చర్చ సాగుతోంది. మరి పార్టీలో చోటు చేసుకున్న విభేదాలపై టీడీపీ అధినాయకత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

# Rivers that built a civilisation

In India, these waterways are more than just sources of sustenance—they are sacred, storied, and deeply interwoven with the cultural, economic, and spiritual fabric of the land, write BKP Sinha and Arvind JhaThroughout history, nature and human civilisation have shared a profound and enduring connection. From the earliest human settlements to today's sprawling urban centres, societies have evolved by adapting to their environments, harnessing natural resources, and responding to ecological challenges.Among the many gifts of nature, rivers have stood out as lifelines of human progress. They offered fertile plains for agriculture, freshwater for sustenance, and navigable routes for trade and communication. From the Nile in Egypt to the Ganga in India, these flowing bodies of water became the cradle of civilisations.In India, rivers are revered as divine entities-symbols of purification, continuity, and life itself. As Jawaharlal Nehru eloquently wrote in The Discovery of India, the Ganga is the very soul of India-an eternal, flowing force that carries the memories, aspirations, and history of its people. Its waters, ever in motion, embody the essence of civilisation: deeply rooted in tradition, yet constantly evolving.Nowhere is the life-giving power of rivers more evident than in the rise of the Indus Valley Civilisation, which thrived around 2500 BCE along the banks of the Indus and its tributaries. It stands as one of the most advanced urban societies of the ancient world, marked by planned cities, drainage systems, and a high degree of social organisation. Major centres like Harappa in Punjab and Mohenjo-Daro in Sindh-both in present-day Pakistan-reflect how rivers nurtured the growth of early civilisation.Its success was deeply rooted in the fertile alluvial plains shaped by the annual rhythm of the Indus River, whose seasonal floods replenished the soil and made intensive agriculture possible. To manage and optimise these natural cycles, the inhabitants developed efficient irrigation infrastructure-canals, reservoirs, and wells that supported farming even in semi-arid conditions. Staple crops like wheat, barley, peas, sesame, and cotton were grown and stored in well-ventilated granaries, carefully designed to protect against pests and spoilage. This agricultural prosperity not only sustained a significant population but also facilitated long-distance trade with Mesopotamia, Persia, and Central Asia.Centuries later, under the Maurya and Gupta empires, cities such as Pataliputra (modern-day Patna) flourished as major political, administrative, and cultural centres. The Ganga played a pivotal role in this transformation, serving as a vital artery that connected distant regions of the empire.This riverine connectivity spurred the growth of market towns along its banks, while organised systems of taxation regulated commerce and ensured a stable flow of revenue for the state.During the Mughal era, the Ganges retained its strategic importance, enabling the movement of armies, officials, and resources, which supported control across northern India.Textiles from Varanasi, black pepper and other spices from the southern interior, and precious stones from the Deccan were among the key goods transported along these inland waterways. Surat, on the Tapi River, became a prominent port for the export of cotton and spices to the Persian Gulf and Red Sea regions.Varanasi on the Ganges thrived as a centre of silk weaving and religious pilgrimage, drawing merchants from across Asia. Hampi, on the banks of the Tungabhadra, served as a hub for trading diamonds, horses, and metal goods.This legacy continued into the colonial period when river transport became a crucial component of imperial trade strategies. The Hooghly River in Bengal, a distributary of the Ganges, emerged as a key route for the export of jute, indigo, and textiles.Even in the post-independence era, rivers continue to shape the economic and cultural foundations of India.As the population grew and food security became a national priority, the role of rivers in agriculture became increasingly vital. The Green Revolution of the 1960s, which dramatically increased food production, was largely concentrated in river-fed regions like the Punjab and western Uttar Pradesh, where perennial rivers such as the Sutlej, Beas, and Yamuna provided the necessary water for intensive irrigation.The steady flow of these rivers enabled the expansion of vast canal networks, which distributed water efficiently across agricultural lands, supporting multi-cropping and the widespread cultivation of water-intensive staples such as rice and wheat.In the eastern plains, especially along the Ganges and Brahmaputra, agriculture remains closely tied to the seasonal rhythms of these rivers. Annual floods, though sometimes destructive, deposit nutrient-rich silt that rejuvenates the soil, making the region one of the most fertile in the country.

# Towards purposeful growth

With the world looking to reduce reliance on China, India's political stability, consistent policies, and sizeable operational capacity make it a key alternativeOn an otherwise unremarkable morning, I watched President Trump's press conference announcing a significant shift in global trade. He unveiled sweeping tariffs under the "America First" banner, including a staggering 104per cent tariff on China. Meanwhile, the European Union is considering a 25per cent retaliatory levy, highlighting the rise of protectionist sentiment in global policy. In the complex arena of global geopolitics, opportunities often emerge from seemingly chaotic situations. India has a notable track record of navigating such challenges. During the pandemic, it became the world's pharmacy, delivering over two billion vaccine doses to more than 90 nations and developing praised digital platforms like CoWIN. Amid the turmoil of the Russia-Ukraine war, India adeptly increased discounted oil imports from Russia, stabilised domestic inflation, and exported refined fuel to Europe, all while maintaining a careful geopolitical balance.Let the world turn protectionist. We shall turn purposeful. India currently faces a 26 per cent tariff, while key competitors like Vietnam, Bangladesh, and China face much higher rates of 46 per cent, 37 per cent, and 34 per cent, respectively. Malaysia has a comparable tariff of 24 per cent but lacks India's diverse export sectors. India is well-positioned for long-term growth with its scale, stable policies, and demographic advantages.India is becoming increasingly cost-competitive in the global market as American retailers reassess their sourcing strategies. With the world looking to reduce reliance on China, India's political stability, consistent policies, and sizeable operational capacity make it a key



alternative. Sectors like electronics are poised for growth, especially as countries like China and Vietnam face higher tariffs. A prime example is Apple, which is expanding partnerships with Indian firms like Tata Electronics to meet rising US demand. India could further drive this trend, encouraging firms to utilise India's Production-Linked Incentive scheme, enhancing India's position as a leading manufacturing hub.President Trump's announcement of a 104 per cent tariff on Chinese imports marks a defining moment in the evolution of U.S.-China economic relations. It's a sweeping escalation affecting many industries critical to American manufacturing and consumption. The U.S. has long depended on China as a dominant supplier of machinery and electronics for automobiles, electrical equipment, and rare earth materials. For instance, China accounts for nearly 27 per cent of U.S. electrical and electronic equipment imports and over 16 per cent of machinery imports. Given how central these sectors are to the U.S. economy, a complete decoupling is neither easy nor costless, so diplomatic reconciliation is still on the cards. However, even if rapprochement occurs, the long-term shift is already underway. US corporations will diversify their sourcing bases to reduce geopolitical risk, and India stands out as a viable and democratic alternative.The United States has become India's largest trading partner, reflecting significant advancements in their relationship over the past decade. Access to the US market presents significant opportunities for India's growth. Additionally, Washington must ally with India, a nation of 1.4 billion people, to counterbalance China.By engaging in early dialogue with the U.S. rather than conflict, India had strategically positioned itself to negotiate favourable trade terms and emerge as a trusted global trade partner.At the same time, India is putting itself for a multipolar trade order, having signed over 10 Free Trade Agreements in the last five years with partners like the UAE and Australia. Ongoing negotiations with the EU, UK, and EFTA enhance its commercial ties, giving Indian exporters access to stable markets while reducing disruption risks. India's structural transformation also supports this shift with investments in people, infrastructure, and innovation.The country's inward-focused yet globally attuned-economic model allows for key reforms to strengthen logistics and regulatory processes. Commitment to green manufacturing and robust digital infrastructure ensures that Indian exports are competitive and sustainable. This evolving trade landscape can drive job creation and skill development and attract foreign direct investment. With a growing consumer base, India is poised to adapt to changes and lead the global economy.The Federation of Indian Export Organisations (FIEO) projects a $50 billion opportunity arising from this disruption. It is not merely a windfall — it marks a fundamental rebalancing of global supply chains, with India poised at the very axis of this new commercial order. While a short-term impact is inevitable, the PHD Chamber of Commerce and Industry (PHDCCI) has projected that India's GDP would see only a marginal 0.1 per cent effect from the newly imposed US reciprocal tariffs.It reflects the nation's growing domestic manufacturing strength, competitive pricing, and strong policy support. The robustness of US domestic demand and negotiations by American importers seeking price relief will be important to monitor.The Reserve Bank of India's recent decision to reduce the repo rate by 25 basis points — bringing it down from 6.25 per cent to 6.00 per cent — is pivotal for the Indian economy. With global supply chains in flux due to intensifying US - China trade tensions, this policy move acts as a timely enabler for domestic industry. Though volatile global capital markets may obscure immediate investor reactions, a reduction in the repo rate typically nudges down deposit rates, thereby lowering the cost of funds for banks.This, in turn, is expected to seep into reduced lending rates across sectors, particularly benefiting capital-intensive industries and MSMEs. As borrowing becomes more affordable, private investment is poised to pick up momentum, especially in export-linked sectors that should be India's first new orders as companies may shift away from Chinese suppliers.India, with its large domestic market, developing industrial base, and growing diplomatic ties, is positioned to lead amidst global shifts. As supply chains reshape and nations seek dependable partners, India provides a reliable path forward, fostering trade and talent even as tariffs rise elsewhere.

# Foundation Stone Laid For CM Babu's House In Amaravati



The chief minister of Andhra Pradesh, Chandrababu Naidu has finally started the construction of his permanent house in Andhra Pradesh. Despite serving as the chief minister of Andhra Pradesh for nearly 2 decades, he did not have a permanent residence in Andhra Pradesh till now.In order to put an end to this narrative, Chandra Babu is finally building himself a lavish House in the Amaravati capital region of Andhra Pradesh and the foundation stone was laid today.The ground breaking ceremony happened in the presence of the family members in Amaravati today and it was a special ceremony. Chandrababu and his family members, including Nara Lokesh and Nara Bhuvaneshwari were at the ceremony today.This residence is being built in the famous Velagapudi area in the capital region of Amaravati and this construction will happen in a super large 25,000 square yard property. More importantly, this property is going to be very close to the high-speed E6 Road in the region.The construction will start soon and the idea is to complete the moving process by the end of 2026. This will be the first official permanent residence of Chandrababu Naidu in Andhra Pradesh, apart from this ancestral house that he has in his home village of NaravariPalle.

# 1st Picture of Mark Shankar: How's He Doing?



For those who don't already know the youngest son of Pawan Kalyan, Mark Shankar had enjoyed himself at a school fire incident in Singapore and he is being treated at a private hospital currently. This picture is now going on social media, and this happens to be one of the first pictures of Mark Shankar after the horrifying recent incident.In this latest picture of Mark Shankar, we see him in a masked appearance. It is evident that he is undergoing some sort of medical treatment for his lungs.This is in tune with the fact that the deputy chief minister Pawan Kalyan had recently confirmed that Mark Shankar had sustained injuries to his hands and leg and is also undergoing bronchoscopy due to lung complications which is a result of smoke inhalation.But the good thing here is that Mark Shankar is doing perfectly alright for now, and the fact that he has both his hands up in the air, as if implying he's doing fine is a great development.It is good that the young boy is quickly recovering from his injury, and we sincerely pray that he is back to full health at the earliest without any further complications. We wish the same for the other 15 students who had also been injured in this fire mishap in the Singapore school.

# Global countries Threatening, But Trump Is Least Bothered!



It is an established fact that the new president of the United States, Donald J Trump has created a global situation and just three months after taking charge. Newly imposed massive tariffs have resulted in a global meltdown with the market, crashing big time.However, Trump appears to be least bothered about the situation, despite the opposition that he is facing from global countries, including China.At a recent fundraising gala for House Republicans, former U.S. President Donald Trump made headlines with a bold statement about global leaders' reactions to his aggressive trade policies. Referring to the newly imposed 104% tariff on Chinese goods, Trump claimed that foreign leaders were now scrambling to negotiate with the United States.He described the situation in typical Trump fashion, saying, "These countries are calling us up, kissing my a**," implying that nations are desperate to strike favorable deals under pressure from the U.S.The move comes after China refused to remove its 34% retaliatory tariffs on American goods, prompting Trump to respond with what he described as a strong negotiating tactic. He believes the steep tariff hike gives the U.S. a significant upper hand in trade talks.The remarks sparked a mix of criticism and support, underscoring the ongoing debate over Trump's trade strategies and their impact on international relations and the global economy.

# Trump Announces Pause On Tariffs?



The president of the United States, Donald J Trump created an absolute bloodbath in the global markets with regard to the tariff imposition across the globe. He created a turmoil in the global markets by imposing 104% tariffs on the Chinese market.Coming to the topic now, Trump has imposed a momentary pause on the tariff imposition model that he had enforced. He has now announced that the imposed tariffs will be put on hold for the next 90 days."Based on the lack of respect that China has shown to the World's Markets, I am hereby raising the Tariff charged to China by the United States of America to 125%, effective immediately. At some point, hopefully in the near future, China will realise that the days of ripping off the U.S.A., and other Countries, is no longer sustainable or acceptable," Trump tweeted. Trump further noted "Conversely, and based on the fact that more than 75 Countries have called Representatives of the United States, including the Departments of Commerce, Treasury, and the USTR, to negotiate a solution to the subjects being discussed relative to Trade, Trade Barriers, Tariffs, Currency Manipulation, and Non Monetary Tariffs, and that these Countries have not, at my strong suggestion, retaliated in any way, shape, or form against the United States, I have authorized a 90 day PAUSE, and a substantially lowered Reciprocal Tariff during this period, of 10%, also effective immediately. Thank you for your attention to this matter!".This comes a long way in the global markets as the tariff imposition model is coming to an end now for the next 90 days. Will this resurrect the global markets? We will know the answer soon.

# Students Visas Terminated, Given 15 Days Time




The onset of the Donald J Trump administration in the United States has come with its own set of complications and irregularities for the international student community in the United States. In particular the Indian student community, which forms the majority of the student population in the country is taking a beating due to the Trump regime.Trump administration has now started a new visa termination program and this is sending shivers to the Indian students and also international students who have been studying in the United States. Apparently, several of these visas are being cancelled without any prior notice to the student or the university. On top of that, the students are being given just 15 days time to leave the country after which they are bound to face legal charges and could potentially face forced deportation.Around 20 international students and recent graduates from the University of Utah have had their visas revoked, with their records terminated in the federal Student and Exchange Visitor Information System (SEVIS). The revocations were not tied to any protest activity. Instead, the official reasons cited include "failure to maintain nonimmigrant status" and issues related to criminal background checks. This is part of a wider trend affecting international students across the U.S., including more than 80 students in California universities and community colleges.Many cases were reportedly processed without clear explanations from federal authorities. In response, University of Utah leaders, including President Taylor Randall, have pledged support and are monitoring immigration systems to assist affected students and provide necessary guidance.










# విరాట్ కోహ్లీ భారీ షాక్! - ఆ వీడియోలు తొలిగింపు!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడు బయట కనిపించినా, మైదానంలో బ్యాట్ పట్టినా.. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినా.. ఫ్యాన్స్ అతడిపై చూపించే అభిమానం వెలకట్టలేనిది. ముఖ్యంగా అతడి బ్రాండ్ వ్యాల్యూ అయితే ఏ స్థాయిలో ఉంటుందంటే.. బడా కంపెనీలన్నీ అతడి వెంటే పరిగెడుతాయి. అతడితో ప్రచారం చేయించేందుకు పోటీపడుతుంటాయి.

**అవన్నీ అందులో లేవ్..**

అందుకే విరాట్ కోహ్లీ ఇన్ స్టా ఓపెన్ చేసి చూస్తే.. ఫీడ్‌లో బ్రాండ్ ప్రమోషన్ పోస్టులే ఎక్కువగా కనిపిస్తాయి. అయితే ఇప్పుడు కోహ్లీ తన రూట్ మార్చాడు. ప్రమోషన్ కంటెంట్‌ను పోస్ట్ ఫీడ్ నుంచి తొలగించేశాడు. అందుకు కారణం తెలీదు కానీ.. ఇప్పుడతడి ఇన్ స్టా ఓపెన్ చేస్తే... పర్సనల్ లైఫ్ విషయాలే కనిపిస్తున్నాయి. జిమ్‌లో కసరత్తులు చేసిన వీడియోలు, భార్య అనుష్క శర్మతో , ఫ్యామిలీతో కలిసి దిగిన ఫొటోలు, వీడియోలు, క్రికెట్ కు సంబంధించిన విశేషాలు, తన వ్యాపారాలకు సంబంధించిన పోస్టులు మాత్రమే అందులో ఉన్నాయి. ఇది చూసి కొంతమంది ఫ్యాన్స్ షాక్ అవుతుంటే.. మరికొంతమంది సర్ప్రైజ్ అవుతున్నారు. యాడ్స్ లేకపోతే చాలా బాగుందని కొందరు కామెంట్లు చేస్తుంటే.. స్పాన్సర్ డీల్స్‌ను అతడు బ్రేక్ చేశాడా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.

**అసలు విషయం ఇదీ..**

అయితే, బ్రాండ్ ప్రమోషన్ వీడియోలను కోహ్లీ తొలిగించలేదు. వాటిని 'రీల్స్' సెక్షన్‌లోకి మార్చాడు. దీంతో ఆ వీడియోలన్నీ రీల్స్ సెక్షన్ లో కనబడుతున్నాయి. కానీ ఇందుకు గల కారణాన్ని కోహ్లీ టీమ్ అధికారికంగా చెప్పలేదు. కాగా, కోహ్లీ ఇన్‌స్టా ఖాతాకు 27.1 కోట్ల మంది, ఎక్స్ అకౌంట్ కు 6.7 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# తప్పు చేశా.. అదే మా ఓటమికి కారణం! - సంజూ శాంసన్



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో గుజరాత్ టైటాన్స్ అదరగొట్టింది, రాజస్థాన్ రాయల్స్ ఓడింది. 58 పరుగుల తేడాతో పరాజయాన్ని అందుకుంది. రాజస్థాన్ బ్యాటర్లలో హెట్మయర్ (32 బంతుల్లో 52బీ 4ఐ4, 3ఐ6), సంజు శాంసన్ (28 బంతుల్లో 41బీ 4ఐ4, 2ఐ6) పర్వాలేదనిపించారు. ప్రసిద్ధ్ కృష్ణ (3/24), రషీద్ ఖాన్ (2/37), సాయికిశోర్ (2/20) దెబ్బకు మిగతా వారు విఫలమవ్వడంతో 19.2 ఓవర్లలో 159 పరుగులకే రాజస్థాన్ చాప చుట్టేసింది.అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ లో సాయి సుదర్శన్ (53 బంతుల్లో 82బీ 8ఐ4, 3ఐ6) మంచి స్కోర్ చేశాడు. జోస్ బట్లర్ (36), షారుక్ ఖాన్ (36), రాహుల్ తెవాతియా (24), రషీద్ ఖాన్ (12) పరుగులు చేశారు. జోఫ్రా ఆర్చర్ (1/30) వికెట్ పడగొట్టగా.. తీక్షణ, తుషార్ చెరో రెండు వికెట్లు తీసి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. దీంతో మ్యాచ్ అనంతరం తన ఓటమిపై స్పందించాడు కెప్టెన్ సంజు శాంసన్. అతడు మాట్లాడుతూ.. "బౌలింగ్‌లో మేము దాదాపు 15 నుంచి 20 పరుగులు ఎక్కువగా ఇచ్చేశాం. మేము మ్యాచును మా వైపునకు తిప్పే ప్రయత్నం చేసినప్పుడల్లా ప్రతిసారీ వికెట్లను కోల్పోయాం. నేను, హెట్మయర్ కలిసి బ్యాటింగ్ చేసినప్పుడు మ్యాచ్ మా అందుబాటులోనే ఉంది. కానీ నా వికెట్ పడ్డాకే గేమ్ మలుపు తిరిగిపోయింది. పిచ్ నుంచి కాస్త సహకారం లభించింది. జోఫ్రా ఆర్చర్ వేసిన బంతులు చూస్తే అది స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా గిల్ వికెట్ తీసిన విధానం చూస్తే అర్థమవుతుంది. కానీ చివరి ఓవర్లలో మా బౌలింగ్ తీరు ఆశించిన స్థాయిలో లేదు. మేము దీనిపై చర్చించి సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఓటములు ఎదురైనప్పుడు ముందుగా బ్యాటింగ్ చేయాల్సిందా లేదా ఛేజ్ చేయాల్సిందా అన్నది కూడా ఆలోచిస్తాం. ఇది మంచి పిచ్. ఈ పరిస్థితులను గౌరవిస్తూ, ఛేదనలో గెలిచే సామర్థ్యం ఉన్న జట్టుగా మమ్మల్ని మేము మలచుకోవాలనుకుంటున్నాం," అని శాంసన్ అన్నాడు.

# మూవీ రివ్యూ : జాక్




**నటీనటులు: సిద్ధు జొన్నలగడ్డ-వైష్ణవి చైతన్య-ప్రకాష్ రాజ్-నరేష్-బ్రహ్మాజీ-రాహుల్ దేవ్-రవిప్రకాష్-సుబ్బరాజు తదితరులు**
**సంగీతం: అచ్చు రాజమణి-సామ్ సీఎస్-సురేష్ బొబ్బిలి**
**ఛాయాగ్రహణం: విజయ్ చక్రవర్తి**
**నిర్మాత: బీవీఎస్ఎన్ ప్రసాద్**
**రచన-దర్శకత్వం: బొమ్మరిల్లు భాస్కర్**

**డీజే టిల్లు.. టిల్లు స్క్వేర్ చిత్రాలతో యువతలో మాంచి క్రేజ్ సంపాదించుకున్న నటుడు.. సిద్ధు జొన్నలగడ్డ. ఆ రెండు బ్లాక్ బస్టర్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో సిద్ధు నటించిన'జాక్' ప్రేక్షకుల్లో అంచనాలు పెంచింది. ఈ రోజే రిలీజైన ఈ చిత్రం.. ఆ అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి.**

**కథ:** పాబ్లో నరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చిన్నప్పట్నుంచి కొంచెం భిన్నంగా పెరిగిన కుర్రాడు. అతడిలో చాలా ప్రతిభ ఉన్నా.. తనకెన్నో అభిరుచులు ఉన్నా.. ఒక పద్ధతి ప్రకారం దేన్నీ నేర్చుకోకపోవడంతో ఎందులోనూ నైపుణ్యం సంపాదించలేకపోతాడు. కానీ తన తల్లికి మాత్రం అతడి మీద అపార నమ్మకం. కానీ ఆమె హఠాత్తుగా చనిపోతుంది. తండ్రి జాక్ ను అర్థం చేసుకోడు. చదువు పూర్తయ్యాక సంప్రదాయ ఉద్యోగాలు చేయడం ఇష్టం లేని జాక్.. రా ఏజెంట్ కావాలనుకుంటాడు. అందుకోసం ఇంటర్వ్యూ కూడా పూర్తి చేస్తాడు. ఐతే ఉద్యోగం కన్ఫమ్ అయ్యేలోపు ఒక పెద్ద మిషన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న జాక్.. రా బృందం దృష్టిసారించిన టెర్రరిస్టు గ్యాంగ్ ను టార్గెట్ చేస్తాడు. మరి రా టీం కంటే ముందు అతను టెర్రరిస్టులను పట్టుకోగలిగాడా.. అతడి మిషన్ గురించి తెలిశాక రా టీం ఎలా స్పందించింది.. చివరికి జాక్ లక్ష్యం నెరవేరిందా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**ఏదైనా ఒక హీరో పాత్ర ప్రేక్షకులకు విపరీతంగా నచ్చేసి అది కల్ట్ స్టేటస్ తెచ్చుకుంటే.. ఆ హీరో తర్వాత చేసే చిత్రాలకు అది బలహీనతగా మారే ప్రమాదం ఉంటుంది. ఎందుకంటే మళ్లీ ప్రేక్షకులు ఆ హీరో నుంచి అదే స్థాయి వినోదం ఆశిస్తారు. ఆ స్థాయి ఎంటర్టైనమెంట్ లేకపోతే నిరాశ చెందుతారు. అలా అని ముందు సినిమా తరహా వినోదమే ట్రై చేస్తే అది కొత్త కథలో సింక్ కాకపోవచ్చు. మొత్తంగా కథే చెడిపోవచ్చు. 'జాక్' సినిమాలో సరిగ్గా అదే జరిగింది. డీజే టిల్లు.. టిల్లు స్క్వేర్ చిత్రాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన సిద్ధు జొన్నలగడ్డ.. 'జాక్' సినిమాలోనూ తన మార్కు అల్లరితో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడానికి ప్రయత్నించాడు. అతడి పంచులు ప్రేక్షకులను అక్కడక్కడా నవ్విస్తాయి. కానీ ఈసారి అతను చేసిన పాత్ర అల్లరి చేయదగ్గది కాదు మరి. రా ఏజెంట్ కావాలనుకునే వ్యక్తి ఎంత సీరియస్ గా ఉండాలి? అతను చేపట్టే మిషన్ ఎంత పకడ్బందీగా సాగాలి? కానీ 'జాక్'లో వ్యవహారం మొత్తం నాన్ సీరియస్ గా.. అల్లరల్లరిగా సాగిపోయింది. కథేమో సీరియస్.. హీరో పాత్రేమో నాన్ సీరియస్.. రెంటికీ అస్సలు సింక్ కాక 'జాక్' రెంటికీ చెడ్డట్లు తయారైంది.

ఇండియా మీద ఎటాక్ చేయడానికి చూసే ఉగ్రవాదుల గ్యాంగ్.. వాళ్లను కట్టడి చేయడానికి ప్రయత్నించే రా టీం.. ఈ సెటప్ లో బాలీవుడ్ వాళ్లు కథల్ని పీల్చి పిప్పి చేసేశారు. ఈ కథలు మరీ మూసగా తయారవుతుండడంతో ప్రేక్షకులు కూడా వాటిని లైట్ తీసుకుంటున్న రోజుల్లో.. ప్రేమకథలకు పేరుపడ్డ బొమ్మరిల్లు భాస్కర్ ఆ జానర్ ట్రై చేయడం ఆశ్చర్యకరం. ఇంతకుముందు 'ఒంగోలు గిత్త'తో తనకు సూట్ కాని మాస్ సినిమా ట్రై చేసి బోల్తా కొట్టిన భాస్కర్.. ఈసారి కూడా తనకు ఏమాత్రం నప్పని కథనే ట్రై చేశాడు. సిద్ధు పాత్రను కొంచెం ఆసక్తికరంగానే రాసుకున్నప్పటికీ.. టెర్రరిస్ట్-రా సెటప్ మాత్రం పరమ రొటీన్ గా డిజైన్ చేసుకోవడంతో 'జాక్' ఏ దశలోనూ ప్రేక్షకులను ఎంగేజ్ చేయలేకపోయింది. ఆరంభంలో ఒక 20 నిమిషాలు 'జాక్' కొంచెం ఉత్సాహంగా సాగి ప్రేక్షకుల్లో ఆశలు రేకెత్తిస్తుంది. కొడుకు ఏం పని చేస్తున్నాడో అంతుబట్టని తండ్రి అతడి ఉద్యోగాన్ని కనిపెట్టేందుకు డిటెక్టివ్ ఏజెన్సీని ఆశ్రయించడం క్యూరియాసిటీ పెంచుతుంది. 'జాక్'కు క్యాప్షన్ గా పెట్టిన 'కొంచెం క్రాక్' అనే మాటను జస్టిఫై చేస్తూ సాగే హీరో క్యారెక్టర్ తిక్క తిక్కగా ప్రవర్తిస్తూ ప్రేక్షకులను నవ్విస్తుంది. రా ఏజెంట్ కావడం కోసం హీరో ఇంటర్వ్యూ అటెండ్ చేసే వరకు సినిమా లైన్లోనే ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ ఏజెంట్ గా తనకు ఉద్యోగం కన్ఫమ్ కావడానికి ముందే హీరో మిషన్లోకి దిగిపోయి చేసే విన్యాసాలే విడ్డూరంగా అనిపిస్తాయి. టెర్రరిస్టులను పట్టుకునే మిషన్ అంటే థ్రిల్లింగా ఉంటుందని ఆశిస్తాం. ఐతే ఈ వ్యవహారమంతా అల్లరిగా.. కంగాళీగా సాగుతూ ప్రేక్షకులకు విసుగు పుట్టిస్తుంది.

ప్రకాష్ రాజ్ చేసిన రా అధికారి పాత్రను జోకర్ తరహాలో మార్చేసి కామెడీకి వాడుకోవడం 'జాక్' ఎంతగా దారి తప్పిందో చెప్పడానికి ఉదాహరణ. ఒక సీన్లో ఉన్నతాధికారి వీడియో కాల్ చేసి మిషన్ గురించి అప్ డేట్ అడిగితే.. ఒక వ్యక్తిని పట్టుకున్నామని ప్రకాష్ రాజ్ చెబుతాడు. మధ్యలో సిద్ధు లైన్లోకి వచ్చి 'వాడ్ని పట్టుకుంది కూడా నేనే సార్' అని వెళ్లిపోతాడు. కాల్ కట్ చేసి ప్రకాష్ రాజ్ గావు కేకలు పెడతాడు. 'జాక్' ఎంత నాన్ సీరియస్ మూవీనో ఈ సీన్ ఒక్కటి చూసి చెప్పేయొచ్చు. 'రా' చుట్టూ కథను నడుపుతూ ఇలాంటి సిల్లీ కామెడీ సీన్లు పెట్టి ప్రేక్షకులను సినిమాలో ఇన్వాల్వ్ చేయొచ్చని ఎలా అనుకున్నారో మరి. టెర్రరిస్టులు-రా సెటప్ ఇలా ఉంటే.. హీరోయిన్ తో రొమాంటిక్ ట్రాక్ ఇంకా పేలవం. డిటెక్టివ్ ఏజెన్సీ నడిపే అమ్మాయిగా వైష్ణవి చైతన్య పాత్ర.. ఆమెతో సిద్ధు రొమాన్స్ ఏమాత్రం వర్కవుట్ కాలేదు. ఆ ట్రాక్ అంతా బలవంతంగా ఇరికించినట్లు అనిపిస్తుంది. ఆరంభ సన్నివేశాల వల్ల ప్రథమార్ధం అయినా ఓ మోస్తరుగా అనిపిస్తుంది కానీ.. రెండో అర్ధం అయితే పూర్తిగా తేలిపోయింది. హీరో రా ఏజెంట్ అవ్వాలనుకోవడం వెనుక ఉన్న డెప్త్ లేదు. ఈ ఎమోషన్ వర్కవుట్ కాకపోవడంతో తర్వాతి కథతో కనెక్ట్ కాలేం. ద్వితీయార్ధంలో సన్నివేశాలు మరీ రొటీన్ గా తయారై పూర్తిగా ఆసక్తి సన్నగిల్లిపోతుంది. సిద్ధు జోకులు మాత్రమే అంతో ఇంతో ఎంగేజ్ చేస్తాయి కథ సంగతి లైట్ తీసుకుని సిద్ధు కామెడీ పంచులను ఆస్వాదించడానికి సిద్ధపడితే తప్ప 'జాక్'తో అంతో ఇంతో కనెక్ట్ కాలేం.

**నటీనటులు:** సిద్ధు జొన్నలగడ్డ క్యారెక్టర్ మారినా ఇంకా టిల్లు హ్యాంగోవర్లోనే ఉన్నాడా అనిపిస్తుంది జాక్ చూస్తుంటే. టిల్లు స్టైల్లోనే నాన్ స్టాప్ గా మాట్లాడుతూ.. అల్లరి చేస్తూ సిద్ధు ప్రేక్షకులను ఎంటర్టైన్ చెయ్యడానికి చూశాడు. అది సినిమాకు బలమో బలహీనతో చెప్పలేని పరిస్థితి. సిద్ధు పంచులు అక్కడక్కడా నవ్వించాయి కానీ.. తన పాత్ర-కామెడీ సినిమాలో సింక్ కాలేదు. కానీ సినిమాలో ప్రేక్షకులను ఎంగేజ్ చేసేది సిద్ధు మాత్రమే. వైష్ణవి చైతన్య.. సిద్ధు పక్కన కథానాయికగా సూట్ కాలేదు. తన పక్కన చిన్న పిల్లలా అనిపిస్తుంది. ఆమె పాత్ర.. నటనలో ప్రత్యేకత ఏమీ లేదు. ప్రకాష్ రాజ్ ఇలాంటి పాత్రలు ఎన్ని చేశాడో లెక్క లేదు. ఆయన పాత్రను చూడగానే మొనాటనస్ ఫీల్ కలుగుతుంది. విలన్ పాత్రలో రాహుల్ దేవ్ పరమ రొటీన్ అనిపిస్తాడు. సిద్ధు తండ్రి పాత్రలో నరేష్ ఆరంభంలో కొంచెం ఎంటర్టైన్ చేశాడు కానీ.. తర్వాత ఆ పాత్రను పక్కన పడేశారు. సుబ్బరాజు.. రవి ప్రకాష్.. మిగతా ఆర్టిస్టులంతా మామూలే.

**సాంకేతిక వర్గం:** 'జాక్'కు అచ్చు రాజమణి.. సామ్ సీఎస్.. సురేష్ బొబ్బిలి.. ఇలా ముగ్గురు సంగీత దర్శకులు పని చేశారు. కానీ పాటల్లో ఒక్కటీ ఎంగేజ్ చేయదు. వినసొంపుగా అనిపించే పాటే లేదు సినిమాలో. నేపథ్య సంగీతంలోనూ ప్రత్యేకతేమీ లేదు. విజయ్ చక్రవర్తి ఛాయాగ్రహణం ఓకే. నిర్మాణ విలువలకేమీ ఢోకా లేదు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్.. తనకు ఏమాత్రం సూట్ కాని కథను ఎంచుకోవడంతోనే దారి తప్పేశాడు. పోనీ ఆ కథలో ఏమైనా కొత్తదనం చూపించాడా అంటే అదీ లేదు. అసలే రొటీన్ కథ.. పైగా సన్నివేశాల్లోనూ వైవిధ్యం లేకపోవడంతో అతను ప్రేక్షకులను ఎంగేజ్ చేయలేకపోయాడు. ఎక్కడా భాస్కర్ ముద్ర కనిపించలేదీ సినిమాలో.

# బాలీవుడ్‌కి రాశీఖన్నా సలహాలు!



బాలీవుడ్ వరుస వైఫల్యాల నేపథ్యంలో చిత్ర పరిశ్రమకు స్టార్ హీరోలంతా సలహాలు జారీ చేస్తోన్న సంగతి తెలిసిందే. దర్శక, రచయితలు మూస ధోరణి వదిలి కొత్త పద్దతిలో సినిమాలు తీయాలంటూ ప్రత్యేకంగా తెలుగు పరిశ్రమను చూసి నేర్చుకోవాలంటూ సలహాలు వెళ్తున్నాయి. అమితాబచ్చన్, అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్ హీరోలు ఇప్పటికే తమ అభిప్రాయాల్ని ఎంతో ఓపెన్ గా షేర్ చేసుకున్నారు.పాన్ ఇండియాలో మనం ఎందుకు వెనుకబడుతున్నాం? అన్నది విశ్లేషించుకుని ఆ మార్కెట్ ను అందుకోవడానికి సమిష్టిగా చేయాల్సింది చేద్దామంటూ కొంత మంది హీరోలు ముందుకొచ్చారు. కానీ ఈ ప్రపోజల్ విషయంలో ఏ దర్శక, నిర్మాత బాలీవుడ్ నుంచి స్పందించలేదు. మనకన్నా ఎవరు గొప్పగా సినిమాలు తీయగలరు? అన్న ధోరణిలోనే ఇంకా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ మారాలంటూ రాశీఖన్నా కూడా తోచిన సలహా ఇచ్చింది.ఈ మధ్య కాలంలో దక్షిణాది చిత్రాలు అనువాద రూపంలో అన్ని భాషల్లో అన్ లైన్ లో అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల ఆ సినిమాలు రీమేక్ చేసినా బాలీవుడ్ లో మంచి ఫలితాలు సాధించడం లేదు. ఈ విషయంలో బాలీవుడ్ చాలా మారాల్సిన అవసరం ఉంది. మూస ధోరణి వదిలి కథల విషయంలో మరింత లోతుగా విశ్లేషించగలగాలి. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్తదనం కోరుకుంటున్నారు.అలాంటి సినిమాల్లో స్టార్లు లేకపోయినా ఆదరిస్తున్నారు. ఓటీటీ లు కూడా కొత్త కాన్సెప్ట్ లతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయి. సినిమాల్ని మించి వినూత్నమైన కాన్సెప్ట్ ఓటీటీ కంటెంట్ అలరిస్తుంది. ఆ పోటీని ఎదుర్కొని థియేట్రికల్ మార్కెట్ లో నిలబడాలంటే? అంతకు మించిన వ్యూహంతో ముందు కెళ్లాల్సిన అవసరం అంతే ఉందని సూచించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM